నీలగిరి ఎక్స్‌ప్రెస్
తెలుగు దిన పత్రిక
RNI - TELTEL/2023/87644
సంచిక : 150 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | బుధవారం | 27-8-2025 పేజీలు -8 | వెల: రూ. 5.00


### నీలగిరి నిత్యపద్యం

ఆటవెలది

విఘ్నములను బాపు విఘ్నవినాయకా
ఎలుకవాహనంబు నేకదంత
గణములకునధిపతి గలగజాననా
బ్రోవుమయ్య మమ్ము బొజ్జగురుడ

మీ
విజయప్రసాద్ నలుమాసు
కవి,తెలుగు బోధకులు

-------------------------


### విలేకరులు కావలెను

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా
WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.


# స్థానిక ఎన్నికలపై కసరత్తు



- ఓటర్ల జాబితా విడుదలకు ఈసీ నోటిఫికేషన్
- 28లోపు ముసాయిదా జాబితా ప్రకటన



**హైదరాబాద్, -ఆగస్టు 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల కోసం రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తును ముమ్మరం చేసింది. అందులో భాగంగా మంగళవారం గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం పోలింగ్ కేంద్రాలు, తుది ఓటర్ల జాబితా విడుదలకు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆ క్రమంలో నోటిఫై చేయబడిన అన్ని గ్రామ పంచాయతీల్లోని ఫోటో ఓటర్ల జాబితాను తయారు చేసి ప్రచురించాలని పంచాయతీ అధికారులను రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. గ్రామ పంచాయతీల ఓటర్ల జాబితా తయారీ ప్రచురణ కోసం షెడ్యూల్ సైతం విడుదల చేసింది. ఆగస్టు 28వ తేదీ లోపు గ్రామ పంచాయతీల ముసాయిదా ఓటర్ల జాబితా తయారీ చేసి గ్రామ పంచాయతీ, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వార్డుల వారీగా ఓటర్ల జాబితాలను ప్రదర్శించాలని

-మిగతా 2 లో



## భారత ఎగుమతులపై 50శాతం సుంకాలు

- నేటి నుంచే అమల్లోకిరానున్న ట్రంప్ ఆదేశాలు
- సవాళ్లకు సిద్ధంగా ఉన్నామన్న ఆర్‌బిఐ

**వాషింగ్టన్, -ఆగస్టు 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

భారతీయ ఎగుమతులపై 50 శాతం సుంకాలు బుధవారం నుంచి అమల్లోకి రానున్నాయి. ఇప్పటికే 25 శాతం సుంకాలు విధించిన ట్రంప్ సర్కార్.. రష్యా చమురు కొనుగోళ్లను సాకుగా చూపి భారత్‌పై మరో 25 శాతం టారీఫ్‌లు విధించిన విషయం తెలిసిందే. ఆగస్టు 6న ఈ ఎగ్జిటీవ్ ఆర్డర్‌పై 14329పై సంతకం చేసిన ట్రంప్..ఈ నెల 27 నుంచి 50 శాతం టారీఫ్‌లు అమల్లోకి వస్తాయని పేర్కొన్నారు. దీంతో తాజాగా 25 అదనపు సుంకాలపై అమెరికా అధికారికంగా బహిరంగ నోటీసులు జారీ చేసింది. భారత్ నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై కొత్త సుంకాలు ఆగస్టు 27 తెల్లవారుజాము

-మిగతా 2లో

## రాహుల్ యాత్రకు
# రేవంత్ సపోర్ట్

### ఓటర్ అధికార యాత్రలో తెలంగాణ టీమ్

- బీహార్‌లో రాహుల్ ఓటర్ అధికార యాత్ర
- బీహార్ లోని సుపాల్ లో భారీ ర్యాలీ
- పాల్గొన్న సీఎం రేవంత్, డీప్యూటి భట్టి, మంత్రులు



**పాట్నా,-ఆగస్టు 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

బీహార్ లో ఓటర్ అధికార యాత్ర తిరిగి ప్రారంభమైంది. మంగళవారం బీహార్ లోని సుపాల్ లో సాగుతున్న ఓటర్ అధికార్ యాత్రలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీతో కలసి ప్రియాంకగాంధీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్క సహా పలువురు మంత్రులు ఈ యాత్రలో పాల్గొన్నారు. ఆర్జేడీనేత తేజస్వి యాదవ్, ఇండియా బ్లాక్‌కు చెందిన ఇతర ప్రతినిధులతో పాటు నేతలంతా కారు పైకప్పుపై కూర్చుని ప్రజలకు అభివాదం చేశారు. ఒకరోజు విరామం తీసుకున్న ఓట్

-మిగతా 2 లో


పాఠకులకు
ప్రకటనకర్తలకు, ఏజెంట్లకు
వినాయక చవితి శుభాకాంక్షలు
పండుగ సందర్భంగా బుధవారం మా కార్యాలయానికి సెలవు. గురువారం సంచిక వెలువడదు.
పునర్దర్శనం శుక్రవారం.






## గవర్నర్లకు విచక్షణాధికారం

- ఆర్థిక బిల్లులను కూడా అడ్డుకోవచ్చు
- ఇది సమస్యాత్మ అంశమని సుప్రీం అభిప్రాయం

**న్యూఢిల్లీ, -ఆగస్టు 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

గవర్నర్ అధికారాలపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఆర్టికల్ 200 ప్రకారం బిల్లులను ఆపే అధికారం గవర్నర్‌కు ఉంటే.. మనీ బిల్లులను ఆపే అధికారం కూడా గవర్నర్‌కు ఉంటుందని అత్యున్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. ఈ అంశం కొంత సమస్యాత్మకమనేనని రాజ్యాంగ ధర్మాసనం పేర్కొంది. బిల్లులకు గవర్నర్లు ఆమోదం ఇవ్వకుండా వీటో చేస్తే.. వారు మనీ బిల్లులను కూడా అడ్డుకోవచ్చని అభిప్రాయం వ్యక్తం చేసింది. సుప్రీం ధర్మాసనం అభిప్రాయంతో సీనియర్ న్యాయవాది హరీష్ సాల్వే ఏకీభవించారు. బిల్లుల ఆమోదం అంశంలో గవర్నర్లు, రాష్ట్రపతికి కాలపరిమితి విధించడంపై సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం విచారణ జరుపుతోంది. బిల్లులను 3 నెలల గడువులోగా గవర్నర్లు, రాష్ట్రపతి ఆమోదించాలంటూ గతంలో జస్టిస్ పార్థీవాలా

-మిగతా 2 లో

## ఎలక్ట్రిక్ వాహనరంగంలోకి మారుతి

- తొలి ఇవి- విటారా ఉత్పత్తి ప్రారంభం
- వంద దేశాలకు ఎగుమతి లక్ష్యంగా ఉత్పత్తులు
- గుజరాత్ హన్సల్‌పూర్ ప్లాంట్‌లో ప్రారంభించిన మోడీ



**గాంధీనగర్, -ఆగస్టు 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

భారత ప్రభుత్వం ఎలక్ట్రిక్ వాహనాలకు అందిస్తున్న ప్రోత్సాహంతో అనేక కంపెనీలు భారత అవసరాలతో పాటు- విదేశాలకు ఎగుమతి చేసేందుకు ఎలక్ట్రిక్ కార్లు, ఈవీ స్కూటర్లను తయారు చేస్తున్నాయి. ఈ క్రమంలోనే మారుతీ సుజుకీ కంపెనీ తయారు చేసిన తొలి మేడిన్ ఇండియా ఎలక్ట్రిక్ర్ కారు విదేశాల్లోనే అమ్మకాలకు సిద్ధం అయ్యింది. దేశంలో విద్యుత్ వాహనాల వినియోగం క్రమంగా పెరుగుతోంది. ఈక్రమంలో ప్రధాని నరేంద్రమోదీ

-మిగతా 2 లో

## గల్లీకా...గణేష్

- భాగ్యనగరంలో ఉత్సవాలకు ప్రత్యేకత
- ఖైరతాబాద్ గణపతికి పెరుగుతున్న ఆదరణ
- వేలంలో బాలాపూర్ లడ్డూ ప్రత్యేకం

**హైదరాబాద్, -ఆగస్టు 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

గణేశ్ ఉత్సవాల పేరెత్తగానే మహారాష్ట్ర తరవాత హైదరాబాదే గుర్తుకు వస్తుంది. హైదరాబాద్‌లో ఈ ఉత్సవాలకు అంతటి ఘనత ఉంది. భాగ్యనగర గణపతి నవరాత్రి ఉత్సవాలు నగర ప్రజల సామరస్య జీవనానికి, ఐకమత్యకు అద్దం పడతాయి. భాగ్యనగర గణపతి నవరాత్రి ఉత్సవాలు నగర ప్రజల సామరస్య జీవనానికి, ఐకమత్యకు అద్దం పడతాయి. ఖైరతాబాద్ వినాయకుడిని దర్శించు కునేందుకు ఏటా లక్షల్లో జనం తరలి వస్తారు. ఇక్కడ ఏటా ఓ రకమైన వినాయకుడి ప్రతిమను తయారు చేస్తున్నారు. మట్టి గణపతికి ప్రాధాన్యం పెరిగింది. బాలాపూర్ లడ్డూ వేలానికి ప్రతీక.ఇలా అనేక ప్రత్యేకతలు వినాయక ఉత్సవాల్లో ఉన్నాయి. నిమజ్జనం కూడా జంటనగరాల్లో బహుళ ప్రాచుర్యం పొందింది. హైదరాబాద్‌లోని కొన్ని వినాయక మండపాలలో లంబోదరుడి లడ్డూ ప్రసాదాన్ని కొందరు ముస్లిం, క్రిష్టియన్లూ వేలంపాట ద్వారా దక్కించుకోవడం అందుకు తార్కాణం. అంతేకాదు, చార్మినార్ తదితర ప్రాంతాలలో గణపతి శోభాయాత్ర సమయంలో కొందరు ముస్లింలు ఎదురెళ్లి భక్తులకు మంచినీరు అందించడం



-మిగతా 2 లో

## కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి
# రావడం కల

### ఇచ్చిన హామీలు నిలుపుకోలేక నానా తంటాలు



- ఓట్ చోరీ అంటు ప్రజలను అవమానిస్తున్న కాంగ్రెస్
- ఓట్ చోరీ జరిగితే బీజేపీ 16 సీట్లు గెలిచేది
- మాది నిజంగానే దేవుళ్ల పార్టీ
- పీసీసీ చీఫ్ వ్యాఖ్యలకు బండి సంజయ్ కౌంటర్

**కరీంనగర్,-ఆగస్టు 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తే.. రాజకీయ సన్యాసం తీసుకుంటానని కాంగ్రెస్ ప్రభుత్వంపై కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ వాగ్దానాలు అమలుకాలేదని, మోసపూరిత హామీలపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని, ఆ పార్టీకి మళ్లీ అధికారం కలేనని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు ఏమయ్యాయో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ చెప్పాలని బండి సవాల్ చేశారు.

-మిగతా 2 లో



## 30 నుంచి తెలంగాణ
# అసెంబ్లీ సమావేశాలు

- కాళేశ్వరం కమిషన్‌పై చర్చించే అవకాశం

**హైదరాబాద్, ఆగస్టు 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఆగస్టు 30వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. అంతకు ముందు రోజు అంటే 29వ తేదీన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం నిర్వహించనున్నారు. ఈ కేబినెట్ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. అలాగే బిసి రిజర్వేషన్లపై ఎలా ముందుకు వెళ్లాలన్న అంశంపై మరోమారు చర్చించే అవకాశం ఉంది. అసెంబ్లీ సమావేశాల్లో

-మిగతా 2 లో

## రాష్ట్ర ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు..

### రైతన్నల కుటుంబాల్లో సుఖశాంతులు వెల్లివిరియాలి

**హైదరాబాద్,ఆగస్టు 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ రాష్ట్ర ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, వ్యవసాయం కలిసి వచ్చి, రైతన్నల కుటుంబాల్లో సుఖ శాంతులు వెల్లి విరిసేలా దీవించాలని గణేశుడిని ప్రార్థించారు గులాబీ బాస్.

-మిగతా 2 లో



## భారత ఎగుమతులపై
# 50శాతం సుంకాలు



(మొదటి తరువాయి)

12.01 గంటల నుంచే అమల్లోకి వస్తాయని యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ ద్వారా హోమ్‌లాండ్ ఆఫ్ ఎక్యూరిటీ- విడుదల చేసిన నోటీసుల్లో పేర్కొంది. ఇదిలావుంటే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై విధించిన అధిక సుంకాల్లో మొత్తం ఎగుమతిదారుల గుండెల్లో రైళ్లు పరుగెడుతుంటే.. ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా మాత్రం టారిఫ్‌ల ప్రభావంపై మాట్లాడారు. యుఎస్ విధించిన 50 శాతం టారిఫ్‌లు ఆగస్టు 27 నుంచి అమల్లోకి రానున్నాయి. యుఎస్ టారిఫ్‌లు దేశీయ ఆర్థిక వృద్ధిని ప్రభావితం చేస్తే ఆర్‌బిఐ తగిన విధాన చర్యలతో స్పందిస్తుందన్నారు. మేము బ్యాంకింగ్ రంగానికి తగినంత నగదు లభ్యతను అందించాము. ముఖ్యంగా ఎక్కువగా ప్రభావితమైన రంగాలకు మద్దతును ఇవ్వడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాము. ఆర్‌బిఐ ద్రవ్యోల్బణాన్ని నియంత్రిస్తూనే మరోవైపు ఆర్థిక వృద్ధిపై దృష్టి కోల్పోలేదని మల్హోత్ర అన్నారు. భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని మల్హోత్ర ఆశాభావం వ్యక్తం చేశారు. భారత్ వద్ద ఇప్పటికే 695 బిలియన్ డాలర్ల విదేశీ మారకద్రవ్య నిల్వలు ఉన్నాయని.. ఇవి 11 నెలల విదేశీ వాణిజ్యానికి సరిపోతాయన్నారు. సుంకాల మొత్తం ప్రభావం తక్కువగా ఉంటు-ందని మల్హోత్ర తెలిపారు. అయితే.. రత్నాలు, ఆభరణాలు, -టె-క్స్-టైల్స్, దుస్తులు, ఎంఎస్ఎంఇ రంగాలపై కొంత ప్రభావం ఉండవచ్చన్నారు. ప్రభుత్వం ఉచిత వాణిజ్య ఒప్పందాలపై కూడా దృష్టి సారిస్తోందన్నారు. వృద్ధికి తమ వంతుగా ఇప్పటికే రెపోరేటు-ను 100 బేసిస్ పాయింట్లు- తగ్గించిందని గుర్తు చేశారు. అభివృద్ధికి అడ్డంకిగా ఉన్న అంశాలను అధిగమించేందుకు తీవ్రస్థాయిలో కృషి చేస్తున్నామన్నారు. బ్యాంక్ రుణాలను విస్తరించేందుకు అవసరమైన చర్యలను తాము పరిశీలిస్తున్నామన్నారు. పెట్టుబడుల సైకిల్‌ను సృష్టించేందుకు వీలుగా కార్పొరేట్‌లు, బ్యాంక్‌లు ఓ తాటి పైకి వచ్చి పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. అప్పుడే దేశాభివృద్ధి ముందు కెళ్తుందని మల్హోత్ర అన్నారు. ధరల స్థిరీకరణ, ఆర్థికవృద్ధే లక్ష్యంగా ద్రవ్య పరపతి విధానం కొనసాగుతుం దన్నారు. స్థూలంగా భారత ఆర్థికవ్యవస్థ పునాదులు బలంగా ఉన్నాయన్నారు.

# రాహుల్ యాత్రకు రేవంత్ సపోర్ట్

(మొదటి తరువాయి)

అధికార్ యాత్ర మంగళవారం తిరిగి ప్రారంభమైంది. ఆదివారం అరారియాలో జరిగిన విలేకరుల సమావేశంలో రాహుల్ గాంధీమాట్లాడుతూ..బీహార్‌లోని అన్ని భారత కూటమి నియోజకవర్గాలు రాబోయే అసెంబ్లీ ఎన్నికల కోసం ఐక్యంగా పనిచేస్తున్నాయన్నారు. మంచి ఫలితాలుంటాయని చెప్పారు. ప్రతిపక్ష కూటమిలోని అన్ని నియోజకవర్గాలు ఐక్యంగా పనిచేస్తున్నాయి. మేం సైద్ధాంతికంగా,రాజకీయంగా కలుపుకుపోతున్నామన్నారు. పరస్పరం ఒకరినొకరు గౌరవించుకుంటూ పోతున్నామన్నారు. బీహార్ ఎన్నికల సందర్భంగా ఇండియా కూటమి త్వరలో మేనిఫెస్టోను విడుదల చేస్తుందని రాహుల్ గాంధీ అన్నారు.

# గవర్నర్లకు విచక్షణాధికారం

(మొదటి తరువాయి)



ధర్మాసనం ఇచ్చిన తీర్పుపై దుమారం రేగింది. దీంతో రాష్ట్రపతి దౌపది ముర్ము 12 సందేహాలను లేవనెత్తారు. రాజ్యాంగంలో లేని అధికారాలపై సుప్రీంకోర్టు తీర్పులు ఎలా ఇవ్వగలదని అపెక్స్ కోర్టుకు 12 ప్రశ్నలతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము లేఖ రాశారు. ఈ నేపథ్యంలో సీజెఐ బీఆర్ గవాయ్, న్యాయమూర్తులు సూర్యకాంత్, విక్రమ్‌నాథ్, పీఎస్ నరసింహా, ఏఎస్ చందూర్‌కర్‌తో కూడిన రాజ్యాంగ ధర్మసనం మంగళవారం నాడు విచారణ జరుపుతోంది.

## 30 నుంచి తెలంగాణ
# అసెంబ్లీ సమావేశాలు

(మొదటి తరువాయి)




కాళేశ్వరం కమిషన్ నివేదికపై చర్చించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు- తెలుస్తోంది. ఈ సమావేశాల్లోనే సభ్యులందరికీ కమిషన్ రిపోర్ట్‌ను ప్రభుత్వం అందించనుంది. కాగా, అసెంబ్లీ సమావేశాలు 5 రోజుల పాటు- నిర్వహించే అవకాశం ఉన్నట్లు- తెలుస్తోంది. అయితే దీనిపై అధికార ప్రకటన వెలువడాల్సి ఉంది.

# స్థానిక ఎన్నికలపై కసరత్తు

(మొదటి తరువాయి)

జారీ చేసిన నోటిఫికేషన్‌లో స్పష్టం చేసింది. ఇక ఆ మరునాడే.. అంటే ఆగస్టు 29వ తేదీన ఎంపీడీవోల ద్వారా మండల స్థాయిలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించనున్నారు. ఆగస్టు 30వ తేదీన ఓటర్ల జాబితాపై అభ్యంతరాల స్వీకరిస్తామని ఎన్నికల సంఘం వెల్లడించింది. అలాగే ఆగస్టు 31వ తేదీన జిల్లా పంచాయతీ అధికారి గ్రామ పంచాయతీల వార్డుల వారీగా ఫోటో ఓటర్ల తుది జాబితాలను ప్రచురణకు ఆదేశించింది. ఇదిలావుంటే తెలంగాణ కేబినెట్ సమావేశం ఆగస్టు 29న మద్యాహ్నం 3:30గంటలకు జరగనుంది. సెక్రటేరియట్ లో సీఎం రేవంత్ అధ్యక్షతన ఈ భేటీ- జరగనుంది. బీసీ రిజర్వేషన్లు, అసెంబ్లీ సమావేశాల తేదీ ఖరారు, సర్పంచ్ ఎన్నికలు,కాళేశ్వరం నివేదికపై ప్రధానంగా ఈ భేటీ-లో చర్చించనున్నారు. ముఖ్యంగా అందరు ఎదురు చూస్తోన్న పంచాయతీ ఎన్నికల నిర్వాహణపై ఈ కేబినెట్ భేటీలో క్లారిటీ రానుంది. సెప్టెంబర్ 30 లోపు పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో పంచాయతీ ఎన్నికలపై స్పష్టత కోసం అందరూ ఎదురుచూస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతంరిజర్వేషన్లు కల్పించే బిల్లు, పంచాయతీ రాజ్ చట్ట సవరణ ఆర్డినెన్స్ కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉండటంతో రిజర్వేషన్లపై ఇప్పటికే న్యాయ నిపుణుల సలహా తీసుకుంది సబ్ కమిటీ-. ఆగస్టు 28 లోపు ప్రభుత్వానికి రిపోర్ట్ ఇవ్వనుంది . సబ్ కమిటీ- ఇచ్చే నివేదికపై కేబినెట్ లో చర్చించి.. స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లపై నిర్ణయం తీసుకోనుంది.

# ఎలక్ట్రిక్ వాహనరంగంలోకి మారుతి

(మొదటి తరువాయి)

గుజరాత్‌లోని హన్సల్‌పుర్ మారుతీసుజుకీ మోటార్ ప్లాంట్‌లో రెండు కీలక ప్రాజెక్టులు ప్రారంభించారు. మారుతీ సుజుకీ తొలికారు ఇ-విటారా తో పాటు- హైబ్రిడ్ బ్యాటరీ ఎలక్ట్రోడ్స్ ఉత్పత్తి చేసే తొలి ప్లాంట్‌కు జెండా ఊపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్, జపాన్ రాయబారి కీచీ ఒనో పాల్గొన్నారు. భారత్ స్వాలంబన సాధించేందుకు చేస్తోన్న ప్రయత్నాలకు ఇది ప్రత్యేకమైన రోజు. ఇక్కడ ఉత్పత్తి కానున్న కార్లు 100 దేశాలకు ఎగుమతి కానున్నాయని ఈ కార్యక్రమానికి ముందు మోదీ ఎక్స్ వేదికగా స్పందించారు. ఇ-విటారా తొలికారు యూకేకు ఎగుమతి కానుంది. తొషిబా, డెన్సో, సుజుకీసంస్థల భాగస్వామ్యంతో ఆ ప్లాంట్‌లో హైబ్రిడ్ బ్యాటరీ ఎలక్ట్రోడ్స్ తయారుకానున్నాయి. దాంతో 80 శాతం బ్యాటరీ దేశీయంగా సిద్ధం కానుంది. ప్రముఖ కార్ల తయారీ కంపెనీ మారుతీ సుజుకీ తన తొలి విద్యుత్ కారు ఇ-విటారా జనవరిలో ఆవిష్కరించిన సంగతి తెలిసిందే. ఈ కారును 100కు పైగా దేశాలకు ఎగుమతి చేయాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. తద్వారా భారత్‌ను గ్లోబల్ ప్రొడక్షన్ హబ్‌గా తీర్చిదిద్దాలనుకుంటున్నట్లు సుజుకీ మోటార్ కార్పొరేషన్ ప్రెసిడెంట్ తొషిహిరో సుజుకీ అప్పుడు వెల్లడించారు. మారుతీ సుజుకీ ఇ-విటారా రెండు బ్యాటరీ ఆప్షన్లతో వస్తోంది. 49 కిలోవాట్ అవర్ బ్యాటరీతో వస్తున్న కారు 144 హెచ్‌పీ శక్తిని, 189 కప టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. 61÷ఔర బ్యాటరీ 174 బీహెచ్‌పీని 189 కప టార్క్‌ను విడుదల చేస్తుందని తెలుస్తోంది. అతిపెద్ద బ్యాటరీ వేరియంట్ 500 కిలోమీటర్లకు పైగా రేంజ్ ఇస్తుందని కంపెనీ ప్రదర్శించిన వీడియోలో పేర్కొంది. భారత్‌లో ఇ-విటారా తయారీకి రూ. 2,100 కోట్లు- వెచ్చించినట్లు- మారుతీ సుజుకీ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ సీఈఓ హిసాషి టకేయుచి గతంలో తెలిపారు. మారుతీ సుజుకీ ఈవీలు కొనుగోలు చేసేవారికి స్మార్ట్ హోమ్ ఛార్జర్, ఇన్‌స్టలేషన్ సపోర్ట్‌ను అందించనున్నట్లు- తెలిపారు. తొలిదశలో 100 ప్రధాన నగరాల్లో ఫాస్ట్ ఛార్జింగ్ సదుపాయాలను అందించనున్నట్లు- వివరించారు. ప్రతి 5-10 కిలోమీటర్లకు మారుతీ సుజుకీ ఛార్జింగ్ పాయింట్లను అందుబాటు-లోకి తేనున్నట్లు- చెప్పారు.

# గల్లీకా...గణేష్

(మొదటి తరువాయి)

వంటి సేవా కార్యక్రమాలు చేపట్టిన సందర్భాలెన్నో. రాజా బహద్దుర్ వేంకటరామారెడ్డి హైదరాబాద్ కొత్వాల్‌గా బాధ్యతలు నిర్వర్తి స్తున్న సమయంలో గణపతి శోభాయాత్రలో చిన్నపాటి సమస్య తలెత్తింది. ఆ సమయంలో ఒక ఉన్నత పోలీసు అధికారిగా ఆయన అనుసరించిన వ్యూహం నేటి పోలీసులకూ ఆదర్శనీయం. గణపతి నిమజ్జనం సమయంలో కొందరు పోలీసులే భక్తులతో గొడవపెట్టు కున్నారు. దాంతో, ఊరేగింపు నడిరోడ్డుపై నిలిచింది. భక్తులు వినాయకుడి శోభాయాత్ర పల్లకిని నడిరోడ్డుపై దింపేశారు. ఆ సంగతి తెలిసి హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్న కొత్వాల్, సమస్యకు కారణమైన పోలీసు జవానులను మందలించారు. అయినా భక్తులు వాదులాట ఆపలేదు. దాంతో వేంకటరామారెడ్డి స్వయంగా వినాయకుని ఊరేగింపు పల్లకిని భుజానికెత్తుకోబోయారు. అప్పుడుగానీ పరిస్థితి సద్దుమణగలేదు. నిమజ్జనం ప్రశాంతంగా సాగింది. ఆ సంఘటన తాలూకూ విషయాలు కొత్వాల్ వేంకటరామారెడ్డి జీవిత చరిత్ర ద్వారా తెలుస్తాయి. నగరంలో వినాయకచవితి జోష్ నెలకొంది. రోడ్ల నిండుగా విగ్రహాలు విక్రయానికి సిద్ధంగా ఉన్నాయి. ఖైరతాబాద్ మహాగణపతి విగ్రహం వద్ద ఏర్పాట్లు పూర్తి కావచ్చాయి. భాగ్యనగరంలో గణేశ్ ఉత్సవాలు తొలిసారిగా పాతబస్తీలోని శాలిబండ ప్రాంతంలో ప్రారంభ మయ్యాయి. కులమతాలకతీతంగా అందరూ కలిసి గణపతి మండపాలను నెలకొల్పడం, తద్వారా రాజకీయ చర్చలు, స్వాతంత్య స్ఫూర్తిని యువతలో ప్రేరేపించే సభలు, సమావేశాలు, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించే క్రతువుకు శ్రీకారం జరిగింది. పిల్లలు, పెద్దలు, మహిళలు, పురుషులు, ధనిక, పేద తేడా లేకుండా అందరూ ఆ కార్యక్రమాలు చూసేందుకు పెద్ద ఎత్తున మండపాల వైపు తరలి వస్తారు. ప్రారంభంలో శాలిబండ నుంచి నగరంలో మరికొన్ని ప్రాంతాలకు గణేశ్ ఉత్సవాలు విస్తృతమయ్యాయి. తొమ్మిది రోజుల పాటూ రోజూ సాయంత్రం వేళ సాంస్కృతిక కార్యక్రమాలు జరిపంచేవారు.

# కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రావడం కల

(మొదటి తరువాయి)

మంగళవారం కరీంనగర్‌లో బండి సంజయ్ పర్యటించిన సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడారు. ఓట్ల చోరీ అంటూ కాంగ్రెస్ నేతలు చేస్తున్న ఆరోపణలు అర్ధరహితమని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. 30 ఏళ్లుగా తాను ప్రజాప్రతినిధిగా ఉన్నానని చెప్పారు. వార్డు మెంబర్ కానివాళ్లు కూడా విమర్శించడం సరికాదన్నారు. ఇటీవల టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ చేసిన ఆరోపణల నేపథ్యంలో బండి సంజయ్ స్పందించారు. దొంగ ఓట్లు- అంటూ కాంగ్రెస్ నేతలు చేసే దుష్ప్రచారం ప్రజలను అవమానించడమేనని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పంచాయతీలకు ఒక్క పైసా అయినా ఇచ్చిందా? కేంద్రం నిధులు ఇస్తుందనే ఇప్పుడు స్థానిక ఎన్నికలు నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ నేతలు రాత్రిపూట యాత్రలు చేయడం ఏమిటో అర్థం కావడం లేదు. కరీంనగర్‌లో ప్రతి ఓటూ పరిశీలించి దొంగ ఓట్ల తీసేయాలి. రెండు చోట్ల ఓటు- వేయడం ఎవరికైనా సాధ్యమా?అవగాహన లేకుండా ఇష్టారీతిన మాట్లాడుతున్నారు. పీసీసీ అధ్యక్షుడు ఓట్ల చోరీ గురించి కాకుండా సీట్ల చోరీ గురించి మాట్లాడాలి. రోహింగ్యాల విషయంలో ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నారు. దేశం ముఖ్యమా? ఓటు- బ్యాంకు ముఖ్యమా? అప్పుడు భారత రాష్ట్ర సమితి.. ఇప్పుడు కాంగ్రెస్.. రెండూ అదే తరహా రాజకీయాలు చేస్తున్నాయని బండి సంజయ్ విమర్శించారు. ప్రజలను కలవకుండా రాత్రి పూట యాత్రలు ఎందుకు చేస్తున్నారని నిలదీశారు. టీ-పీసీసీ చీఫ్ ఒక గజినీ.. ఆయనను ఎవరైనా గుర్తు పడతారా అని ప్రశ్నించారు. మహేష్ గౌడ్ వార్డు మెంబర్‌గా కూడా గెలిచావా అని బండి సంజయ్ నిలదీశారు. తెలంగాణలో ఓటు- చోరీ జరిగితే.. కాంగ్రెస్ ఎనిమిది ఎంపీ సీట్లు కూడా తామే గెలిచే వాళ్లమని చెప్పుకొచ్చారు. ప్రజల ఓట్లతో మహేష్ గౌడ్ ఒక్కసారైనా గెలవాలని ఛాలెంజ్ చేశారు. కర్ణాటక, తెలంగాణలో మీరెలా గెలిచారని ప్రశ్నించారు. టీపీసీసీ చీఫ్ బీఆర్ఎస్ మనిషి అని షాకింగ్ కామెంట్స్ చేశారు. ఆయనకు సెక్యూరిటీ- కావాలని ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఓటు- చోరీ జరిగిందని ప్రజలను మహేష్ గౌడ్ అవమానిస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నేతలే ఓట్ల బిచ్చగాళ్లు అని విమర్శించారు. టోపీలు పెట్టుకుని ఓట్ల కోసం వెళ్లేది కాంగ్రెస్ నేతలే అని ఆక్షేపించారు. రోహింగ్యాలు వచ్చింది కాంగ్రెస్ హయాంలోనేనని బండి సంజయ్ కుమార్ ఆరోపించారు. కేంద్రం నిధుల కోసమే ఇప్పుడు స్థానిక ఎన్నికలు జరుగుతాయని బండిసంజయ్ తెలిపారు. కాంగ్రెస్ పాలనలో పంచాయితీలకు ఒక్క పైసా ఇచ్చిందా? అని ప్రశ్నించారు. 6 గ్యారెంటీలపై ప్రజలు కొట్టేట్లు ఉన్నారని, కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తే రాజకీయ సన్యాసం చేస్తానని సవాల్ విసిరారు. కరీంనగర్ లో ఒక్కో మైనార్టీ ఇంట్లో 200 ఓట్లున్నాయని పేర్కొన్నారు. కర్ణాటక, తెలంగాణ, హిమాచల్ లో అధికారం ఎలా వచ్చిందని బండి ప్రశ్నించారు. ఎన్నికలున్నా.. లేకున్నా హిందూ ధర్మం కోసం నిలబెడతాం అని స్పష్టం చేశారు. భైంసాలో హిందువుల ఇళ్లు తగలబెట్టినప్పుడు వాళ్లెక్కడికి వెళ్లారని నిలదీశారు. తమది దేవుళ్ల పార్టీ అని మీది బిచ్చపు బతుకు అని ఎద్దేవా చేశారు. సనాతన ధర్మం కోసం బిజెపి నిలబడుతుందని, యుపిఎ హయాంలోనే రోహింగ్యాలు దేశంలోకి వచ్చారని తెలిపారు. కరీంనగర్ లో హిందూ ఓటు- ద్వారానే గెలిచానని బండి సంజయ్ స్పష్టం చేశారు.

# రాష్ట్ర ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు..

(మొదటి తరువాయి)

అన్ని విఘ్నాలను తొలగించి ప్రజలకు శుభాలను చేకూర్చే ఆదిదేవునిగా విఘ్నేశ్వరుడు హిందూ మత సంప్రదాయంలో ప్రత్యేక పూజలు అందుకుంటారని కేసీఆర్ అన్నారు.దేశ ప్రజల సామాజిక జీవన విధానంలో గణనాథుని నవరాత్రి వేడుకలు పల్లె నుండి పట్టణం దాకా ప్రజల సాంస్కృతిక ఐక్యతను పెంచుతాయని కేసీఆర్ వెల్లడించారు. వినాయక చవితి పర్వదినం నుండి ప్రారంభమయ్యే గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా, ప్రజల్లో మతసామరస్యం, దైవభక్తి, సమష్టి తత్వం మరింతగా బలపడాలని కేసీఆర్ ఆకాంక్షించారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, వ్యవసాయం కలిసి వచ్చి, రైతన్నల కుటుంబాల్లో సుఖ శాంతులు వెల్లి విరిసేలా దీవించాలని గణనాథుని కేసీఆర్ ప్రార్థించారు.

## 2025 ఆగస్టు 27, బుధవారం తెలుగు పంచాంగం




మాసం - పక్షం
భాద్రపద మాసం
శుక్లపక్షం
తిథి
శుక్ల చతుర్థి: ఆగస్టు 27 ఉదయం 10:55 వరకు
శుక్ల పంచమి: ఆగస్టు 27 ఉద. 10:55 నుండి ఆగస్టు 28 ఉద. 09:39 వరకు
నక్షత్రం
హస్త: ఆగస్టు 27 ఉదయం 07:45 వరకు
చిత్ర: ఆగస్టు 27 ఉద. 07:45 నుండి
ఆగస్టు 28 ఉద. 07:16 వరకు
శుభ సమయాలు
బ్రహ్మ ముహూర్తం: ఉదయం 4:27 - 5:13
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 11:55 - 12:45
అశుభ సమయాలు
రాహుకాలం: మధ్యాహ్నం 12:00 - 1:30
యమగండం: ఉదయం 7:30 - 9:00
దుర్ముహూర్తం: ఉదయం 11:46 - 12:38 & రాత్రి 10:21 - 11:05
వర్జ్యం: లేదు

# నేదునూరులో డ్రోన్ స్ప్రేయింగ్ పై అవగాహన



**కందుకూరు, ఆగస్టు 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మండలం నేదునూరు గ్రామంలో డ్రోన్ ద్వారా నానో ఎరువుల పిచికారీతో పాటు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ అధికారి వై. లావణ్య, కేవీకే రంగారెడ్డి ఆధ్వర్యంలో రైతులకు డ్రోన్ వినియోగ ప్రయోజనాలు వివరించారు. పట్టణంలో 7 మంది రైతుల పొలాల్లో ప్రత్యక్ష ప్రదర్శన నిర్వహించగా, 30 మంది రైతులు పాల్గొన్నారు. సమానంగా ఎరువుల పిచికారీ, శ్రమ తగ్గింపు, ఖర్చుల తగ్గింపు, ఉత్పాదకత పెరుగుదల వంటి అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డా. చంద్రకాంత్, డా. విజయ్‌కుమార్, డా. టి.వి.రావు, డా. భార్గవి, డా. గౌతమ్, జి. రాజు, యువ ప్రొఫెషనల్స్ సునీత్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నాగరాజు జన్మదినం సందర్భంగా పండ్ల పంపిణీ



**మిర్యాలగూడ, ఆగస్టు 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మిర్యాలగూడ బీజేపీ బీసీ–ఓబీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి నాగరాజు గారు తన పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సేవా కార్యక్రమంలో మదనమోహన్, బొట్టు సోములు, ద్రైద రవి, రాజశేఖర్, శీను, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పిట్టి పరిశ్రమ ముందు కార్మికుల ఆవేదన




**నందిగామ, ఆగస్టు 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
నందిగామ మండల కేంద్రంలోని పిట్టి ఇంజనీరింగ్ లిమిటెడ్ పరిశ్రమ గేటు ముందు కార్మికులు తీవ్ర నిరసనకు దిగారు. పరిశ్రమలో సురక్షిత పరికరాల కొరత, క్యాంటీన్‌లో నాసిరికం వంటకాలు, ఈఎస్ఐ పీఎఫ్ సదుపాయాల లేకపోవడం, తగిన జీతభత్యాల లేమి వంటి సమస్యలను వారు ఎత్తిచూపారు. కాంట్రాక్టు కార్మికులపై శ్రమ దోపిడి కొనసాగుతుందని, సెలవు దినాల్లోనూ భయాందోళనల మధ్య పని చేయాల్సిన పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. "ఎమ్మెల్యే సాబ్ దేకో జరా హమ్ కు మదత్ కరియే" అంటూ కార్మికులు న్యాయమైన మద్దతు కోరుతూ వినతిపత్రాలు అందజేశారు. పరిశ్రమ ముందు జరిగిన ఈ నిరసన కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ నేతలు అశోక్, శ్రావణ్, సిపిఐ నేత సాయిబాబా తదితరులు మద్దతు తెలిపారు.

# పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతుల పంపిణీ

**- గంప లక్ష్మయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో విశేష కార్యక్రమం**

**కద్తాల్,ఆగస్టు 26 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
"ప్లాస్టిక్‌ను నిషేధిద్దాం, పర్యావరణాన్ని కాపాడుకుందాం" అనే నినాదంతో కద్తాల్ పట్టణంలో గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గత పదేళ్లుగా గంప విశ్వనాథం గారి ఆశీస్సులతో ఈ సేవా కార్యక్రమం కొనసాగుతుండగా, ఈ సంవత్సరం కూడా 1000 మట్టి వినాయక విగ్రహాలను మిల్క్ చిల్లింగ్ సెంటర్ వద్ద భక్తులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కద్తాల్ సీఐ సిహెచ్ గంగాధర్, డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా పాల్గొని విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముందు వేద పండితుల ఆశీర్వాదంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీఐ గంగాధర్ మాట్లాడుతూ, "పర్యావరణహిత మట్టి గణపతులను పూజించడం ద్వారా ప్రకృతికి మేలు చేస్తాం. ప్లాస్టిక్




వినాయకుల వినియోగం వల్ల నీటి కాలుష్యం పెరుగుతుంది. అందుకే ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలను ఎంచుకోవాలి" అని పిలుపునిచ్చారు. గంప వెంకటేష్ గుప్తా మాట్లాడుతూ, "ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలు తీవ్రంగా ఉంటాయి. సహజ పదార్థాలతో తయారైన విగ్రహాలే పర్యావరణానికి మేలు చేస్తాయి" అని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై చంద్రశేఖర్, ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గంప శ్రీనివాస్ గుప్తా, అర్థం వాసుదేవ్ గుప్తా, బి. రామకృష్ణ గుప్తా, మహేందర్ గుప్త, రవికుమార్ గుప్తా, కూర వెంకటేష్ గుప్తా, సత్యనారాయణ, సిద్ధ శెట్టి రాజశేఖర్, బుగ్గారు వీరేష్, రవి, శ్రీను, వేలాంటి కృష్ణయ్య, అర్థం శ్రీను, పసుపుల వీరేష్, మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణ, యువజన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు ఎర్రోళ్ల రాఘవేందర్, బిక్షపతి, శ్రీనివాసచారి, మాజీ ఎంపిటిసి చంద్రమౌళి, బేలి వెంకటయ్య, జంగమ్మ రమేష్, వెలగమూని సత్యం, రవీందర్ రెడ్డి, గుద్దేటి సాయికుమార్ గుప్తా, చల్లంపల్లి శ్రీకాంత్ యాదవ్, మంగళపల్లి నరసింహ, సిద్ధిగారి సురేష్, పోతుగళ్ల మహేష్, కంబాలపల్లి అంజి, కొప్పు కృష్ణ, జహంగీర్ అలీ, లాయక్ అలీ, అమృతం పాండు, అండేకర్ సాయి, శ్రీధర్ పంతులు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణపతులతో పర్యావరణ పరిరక్షణకు దోహదం

**పీ.ఆర్.జీ ఫౌండేషన్ అధ్యక్షులు ప్రొద్దుటూరి రవీందర్ గుప్**




**యాచారం, ఆగస్టు 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
యాచారం మండలం మేడిపల్లి నక్కర్త జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో వినాయక చవితి సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఉదయశ్రీ మాట్లాడుతూ, భగవంతుని పూజలో భక్తి అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. "భక్తి లేకుండా బంగారు విగ్రహాన్ని పూజించినా ఫలితం ఉండదు. త్రికరణ శుద్ధితో, శ్రద్ధతోచిన్న గణపతిని పూజించినాఅదే ఫలితాన్ని ఇస్తుంది" అని ఆమె అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు స్వయంగా మట్టి వినాయక విగ్రహాలను తయారు చేశారు. వాటిలో ఉత్తమంగా ఎంపికైన ఐదు విగ్రహాలకు బహుమతులు అందజేశారు. పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతుల వినియోగం ఎంతగానో దోహదపడుతుందని పిఆర్జి ఫౌండేషన్ అధ్యక్షులు ప్రొద్దుటూరి రవీందర్ గుప్తా పేర్కొన్నారు. "ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వినాయకులు, కృత్రిమ రంగులు నీటిని కలుషితం చేస్తాయి. అందుకే సహజ రంగులతో మట్టి గణపతిని తయారు చేసి పూజించాలి" అని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# 'మోతే వారి లవ్ స్టోరీ'లో రాములు తాతగా మెప్పించిన చిరుత బాలరాజుకు

**- ఎమ్మెల్యే వంశీకృష్ణ చేతుల మీదుగా సన్మానం**



**అచ్చంపేట, ఆగస్టు 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
అచ్చంపేట పట్టణ కేంద్రంలో, లింగాల మండల అపాయిపల్లి గ్రామానికి చెందిన నటుడు చిరుత బాలరాజు 'మోతే వారి లవ్ స్టోరీ' వెబ్ సిరీస్‌లో రాములు తాత పాత్రలో నటించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. తెలుగు ఓటీటీ ప్లాట్‌ఫారమ్ జీ5 ద్వారా తెలుగు, హిందీ, కన్నడ, తమిళ, మలయాళ భాషల్లో ప్రసారం అవుతున్న ఈ సిరీస్ దేశవ్యాప్తంగా మంచి ఆదరణ పొందుతోంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ తన క్యాంప్ కార్యాలయంలో బాలరాజును ఘనంగా సన్మానించారు. "గ్రామీణ నేపథ్యాన్ని ప్రతిబింబించే పాత్రలో బాలరాజు అద్భుతంగా నటించి, తెలంగాణ ప్రతిభను దేశానికి చాటిచెప్పారు" అని ఎమ్మెల్యే ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో విజయ డైరీ నరసయ్య యాదవ్, లింగాల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొత్త నాగేశ్వరరావు, అచ్చంపేట తాలూకా ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాజగోపాల్, జర్నలిస్టు రాములు, అభిమాన సంఘం తాలూకా అధ్యక్షుడు అంకురి వెంకటయ్య, యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి మార్కం రాములు, ఎలుకంటి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణపతులతో మహేశ్వరం సీఐ పర్యావరణ సందేశం



**మహేశ్వరం, ఆగస్టు 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మహేశ్వరం మండలం ఘట్టుపల్లి వీర హనుమాన్ దేవాలయంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజు గొల్లూరి ఆధ్వర్యంలో మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, మట్టి వినాయకుల ప్రతిష్ట పర్యావరణానికి మేలు చేస్తుందని, స్థానిక కళాకారులకు ప్రోత్సాహం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రసాద్, ఇమ్మడి ప్రవీణ్ పటేల్, ఆవుల రమేష్, మంత్రి బాలరాజ్, బొల్లు కుమార్, సుధాకర్, నాగేందర్, భాస్కర్, రవీందర్, రాజశేఖర్, ఆకాష్, విజయందర్, రాజు నాయక్, గణేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్దార్‌కు సన్మానం

**మహేశ్వరం, ఆగస్టు 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మహేశ్వరం మండల కేంద్రంలో నూతన తహసిల్దార్ చిన్న అప్పలనాయుడుకు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సి.హెచ్. యాదయ్య శాలువాతో సన్మానం చేసి మట్టి గణపతి విగ్రహం అందజేశారు. ప్రజలకు న్యాయం జరిగేలా పనిచేయాలంటూ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.



# ముదిరాజ్ సమస్యల పరిష్కారానికి పల్లెబాట



**హుస్నాబాద్, ఆగస్టు 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
హుస్నాబాద్ పట్టణంలో ముదిరాజ్ పోరాట సమితి ఆధ్వర్యంలో పల్లెబాట కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షుడు సుంకర బోయిన మహేష్, ప్రధాన కార్యదర్శి ఉప్పర వేణి రంజిత్, కార్యదర్శి జనవేణి శ్రీనివాస్ నేతృత్వంలో ముదిరాజ్, మత్స్యకారుల సమస్యలు తెలుసుకున్నారు. "మేమెంతో మాకంతా, మా వాటా మాకే కావాలి" అంటూ నినాదాలు గుప్పించిన నేతలు, బీసీ- డీ నుంచి బీసీ- ఏకి ముదిరాజ్ వర్గాన్ని మార్చాలని, 57 ఏళ్లు నిండిన మత్స్యకారులకు 5000 పింఛను, 123 కోట్ల చేప పిల్లల నిధులను నేరుగా సంఘాల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. ముదిరాజ్ కార్పొరేషన్ ద్వారా 3000 కోట్ల నిధులు కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో కాశబోయిన శేఖర్, పెసరు కుమారస్వామి, అట్టెం రమేష్, కోలా కరుణాకర్, చెంది శ్రీనివాస్, ఎడల రమేష్, సుంకరి ప్రదీప్, పొన్నం మల్లయ్య, గీకురు సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ ఫార్మా సిటీ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డీసీపీ సునీత రెడ్డి



**యాచారం, ఆగస్టు 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
యాచారం మండలం మేడిపల్లిలోని హైదరాబాద్ గ్రీన్ ఫార్మా సిటీ పోలీస్ స్టేషన్‌ను హేశ్వరం జోన్ డీసీపీ డి. సునీత రెడ్డి తనిఖీ చేశారు. ఆగస్టు 26న నిర్వహించిన ఈ తనిఖీలో ఆమె స్టేషన్ పరిసరాలు, రిసెప్షన్, టెక్నికల్ రూమ్, రికార్డులు తదితర అంశాలను సమీక్షించారు. సిబ్బందితో ప్రత్యక్షంగా మాట్లాడి, విధుల నిర్వహణపై పలు సూచనలు చేశారు. ఇన్స్పెక్షన్ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ, మారుతున్న కాలానికి అనుగుణంగా పోలీస్ వ్యవస్థను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. పెండింగ్ కేసుల వేగవంతమైన దర్యాప్తు, ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకైన పాత్ర, మహిళా భద్రత, సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వారి నమ్మకాన్ని గెలుచుకోవాలన్నదే పోలీస్ వ్యవస్థ లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్ శుభ్రత, రికార్డుల నిర్వహణ, సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై సిబ్బందికి విలువైన మార్గదర్శకాలు అందించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం డివిజన్ ఏసిపి కె.వి.పి. రాజు, గ్రీన్ ఫార్మా సిటీ సీఐ బి. సత్యనారాయణ, ఎస్ఐలు, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు

జనహిత ఎమ్మెల్యే మార్నింగ్ వాక్ విత్ పీపుల్ లో భాగంగా ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.





**దేవరకొండ, ఆగస్టు 26(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
చందంపేట మండల కేంద్రంలో మంగళవారం జనహిత ఎమ్మెల్యే మార్నింగ్ వాక్ విత్ పీపుల్ కార్యక్రమంలో భాగంగా, ఎమ్మెల్యే బాలు నాయక్,వివిధ కాలనీలో ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి పర్యటించి,గ్రామ ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకొని అక్కడికక్కడే సంబంధిత అధికారులతో మాట్లాడి వారి సమస్యలు పరిష్కారించారు. ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామ సమస్యలు మరియు ప్రజల కష్టాలు తెలుసుకుంటూ వాటికి పరిష్కారం చూపించేందుకు తాను కట్టుబడి ఉన్నారన్నారు.ప్రజలతో కలిసి నడవడం వారి సమస్యలను వినడం వాటికి పరిష్కారం చూపడం కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అని హామీ ఇచ్చారు. పలు వార్డులలో పర్యటిస్తూ నూతనంగా 10 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. రైతు రుణమాఫీ , రైతు భరోసా , రేషన్ కార్డులు , ఇందిరమ్మ ఇళ్లు, సన్న బియ్యం వంటి సంక్షేమ పథకాలకు ప్రజల్లో మంచి స్పందన ఉంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మండల ముఖ్య నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, అన్ని విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు అందరూ సహకరించాలి.

ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.



**దేవరకొండ, ఆగస్టు 26(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
దేవరకొండపట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ కమిషనర్ వై.సుదర్శన్ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బాలు నాయక్ పాల్గొని, పట్టణ ప్రజలకు ఉచితంగా వినాయక ప్రతిమలను అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి పంపిణీ చేశారు.ఆయన మాట్లాడుతూ పర్యావరణానికి హాని కలిగించని మట్టి వినాయక ప్రతిమలను ప్రతి ఒక్కరూ పూజించాలని అన్నారు.ప్రతి ఒక్కరూ పర్యావరణహిత వినాయక చవితిని జరుపుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,, పట్టణ ముఖ్య నాయకులు, మున్సిపల్ సిబ్బంది, అధికారులు, మాజీ కౌన్సిలర్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్ యుఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కవ్వంపల్లిని పరామర్శించిన కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్



**మానకొండూర్, ఆగస్టు 26(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
మానకొండూర్ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మంగళవారం పరామర్శించారు. ఇటీవల ఎమ్మెల్యే సోదరుడు కవ్వంపల్లి రాజేశం అనారోగ్యంతో మృతి చెందడంతో, కరీంనగర్ వాల్మీకి నగర్‌లోని వారి నివాసానికి విచ్చేసిన బండి సంజయ్, రాజేశం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మృతికి గల కారణాలను ఎమ్మెల్యేను అడిగి తెలుసుకున్నారు. రాజేశం కుటుంబ సభ్యులకు, ఎమ్మెల్యే కవ్వంపల్లికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. పరామర్శకు వచ్చినవారిలో బండి సంజయ్‌తో పాటు బీజేపీ ఎమ్మెల్సీ అంజిరెడ్డి, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కర్ర సంజీవరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి అంబటి బాలేష్ గౌడ్ ఉన్నారు. అలాగే తెలుగుదేశం పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు అక్కపాక తిరుపతి కూడా ఎమ్మెల్యే కవ్వంపల్లిని పరామర్శించారు.

# మానకొండూరులో సైకిళ్ల పంపిణీ

విద్యార్థుల భావోద్వేగ స్పందన



**మానకొండూరు, ఆగస్టు 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మానకొండూరు జిల్లా పరిషత్ పాఠశాలలో కేంద్ర మంత్రి బండి సంజయ్ 'మోదీ గిఫ్ట్' పేరుతో టెన్త్ తరగతి విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేశారు. తాడికల్ గ్రామానికి చెందిన విద్యార్థిని బూస అర్చన, "మీ రుణం ఏమిచ్చి తీర్చుకోవాలి?" అంటూ భావోద్వేగంతో స్పందించింది. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ, "ఓటేసింది పెద్దలే అయినా ఓటేయించింది మాత్రం పిల్లలే. వారి కోసం సైకిళ్లు అందిస్తున్నా" అని తెలిపారు. పాదయాత్రలో ఎదురైన అనుభవాలే ఈ కార్యక్రమానికి ప్రేరణగా నిలిచాయని వివరించారు. డ్రాపవుట్స్ తగ్గించేందుకు త్వరలోనే 9వ తరగతి విద్యార్థులకు కూడా సైకిళ్లు అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, బీజేపీ నేతలు గంగాడి కృష్ణారెడ్డి, సంజీవరెడ్డి, గుగ్గిళ్ల రమేశ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఈనాడు విలేకరి ఓదెలు కుటుంబాన్ని పరామర్శించి, ఆయన తండ్రి మృతికి సానుభూతి తెలిపారు.

# కరీంనగర్‌లో ఉచిత మట్టి గణపతుల పంపిణీ

పర్యావరణ పరిరక్షణకు అభ్యుదయ సంఘం ముందడుగు




**కరీంనగర్, ఆగస్టు 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని, కరీంనగర్ పట్టణంలోని హనుమాన్ నగర్‌లో ఆర్యవైశ్య అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో రెండు వందల మట్టి గణపతుల ఉచిత పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. పిఓపి వినాయకుల వల్ల నీటి కాలుష్యం పెరిగి, జలచర జీవులకు హాని కలుగుతున్న నేపథ్యంలో, మట్టి విగ్రహాలే శ్రేష్ఠమని ప్రజలు విశేషంగా స్పందిస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్న అభ్యుదయ సంఘం, పర్యావరణ పరిరక్షణకు తమ వంతు కృషిగా మట్టి గణపతుల వినియోగాన్ని ప్రోత్సహిస్తోంది. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు గర్రెపల్లి శ్రీకాంత్, చిట్టిమల్ల శ్రీ రామకృష్ణ, బొద్ల శ్రీరాములు, వనపర్తి సత్యనారాయణతో పాటు పలువురు సభ్యులు పాల్గొన్నారు.

# వినాయక చవితి శుభాకాంక్షలు

– గణపతి వ్రత్తాంతం జీవన పాఠం



**మహేశ్వరం, ఆగస్టు 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
వినాయక చవితి సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ అసైన్డ్ భూమి సమితి రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ చిక్కిరి శ్రీకాంత్, "గణపతి భక్తికి మాత్రమే కాదు, బుద్ధికి కూడా ప్రతీక" అని పేర్కొన్నారు. శివుడిని అడ్డగించిన ధైర్యం, స్కందుడిని ఓడించిన తెలివి, వ్యాసుడిని మెప్పించిన వేగం, రావణుడిని మోసగించిన సమయస్ఫూర్తి అన్ని జీవిత పాటలు అని తెలిపారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

–జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి,ఆగస్టు 26 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
మంగళవారం కొత్తకోట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వర్షాకాలం నేపథ్యంలో డెంగ్యూ, ఇతర సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇటీవల 3 కేసులు నమోదైన నేపథ్యంలో సంబంధిత ప్రాంతాల్లో యాంటీ లార్వా, ఇతర కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. రాట్ పరీక్షలను నిర్వహించి రోగులకు మెరుగైన చికిత్స అందించాలని సూచించారు. డెంగ్యూ కు సంబంధించిన మందులు అందుబాటులో ఉన్నాయా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో డెలివరీల సంఖ్య పెంచాలని సిబ్బందికి సూచించారు. అంతేకాకుండా ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులందరికీ మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు, ప్రోగ్రామ్ ఆఫీసర్ సాయినాథ్ రెడ్డి, ఇతర వైద్యాధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# అభివృద్ధికి ఆకర్షితుడై కాంగ్రెస్ పార్టీలోకి విజయభాస్కర్ రెడ్డి




**ఎలిగేడు, ఆగస్టు 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఎలిగేడు సింగిల్ విండో చైర్మన్ గోపు విజయభాస్కర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న రైతు సంక్షేమ పథకాలు, పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు చేస్తున్న అభివృద్ధి పనులను చూసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రైతులకు రుణమాఫీ, పంట బోనస్ వంటి పథకాలు అమలవుతున్నాయని, రాబోయే రోజుల్లో ఎమ్మెల్యే విజయ రమణారావు, ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు సహకారంతో రైతులకు తన వంతు సేవలు అందిస్తానని తెలిపారు. విజయభాస్కర్ రెడ్డి చేరికతో కాంగ్రెస్ పార్టీకి గ్రామ స్థాయిలో మరింత బలకారణం ఏర్పడిందని స్థానిక నేతలు అభిప్రాయపడ్డారు.

# సెంట్రల్ పార్క్‌లో ప్రజా సమస్యలపై జీమి దేవేందర్ పర్యటన



**కొంపల్లి, ఆగస్టు 26(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కొంపల్లి సెంట్రల్ పార్క్ పరిధిలో ప్రజా సమస్యలపై మాజీ సర్పంచ్ జీమి దేవేందర్ పర్యటించారు. కాలనీవాసులతో మాట్లాడి, వర్షాల కారణంగా ఏర్పడుతున్న మంచినీటి, త్రాగునీరు, డ్రైనేజీ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ స్థంభాల వద్ద కేబుల్ వైరులు తొలగిస్తున్న సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతున్నదని గుర్తించి, సంబంధిత అధికారులతోఏఈ, డీఈ, ఏడీఈసంప్రదించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. వానల సమయంలో విద్యుత్ ప్రమాదాలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, పిల్లలు బయటకు రాకుండా ఉండేలా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జీమి దేవేందర్‌తో పాటు కాలనీవాసులు, పలువురు స్థానికులు పాల్గొన్నారు. ప్రజా సమస్యలపై చురుకైన స్పందనతో ఆయన పర్యటనకు స్థానికులు సానుకూలంగా స్పందించారు.

# మట్టి గణపతుల వితరణ

మహిళా డిగ్రీ కళాశాలలో పర్యావరణ పరిరక్షణకు పిలుపు




**కరీంనగర్, ఆగస్టు 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కరీంనగర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) మహిళా సాధికార విభాగం ఆధ్వర్యంలో మట్టి గణపతులు, 21 రకాల పత్రీలు ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డి. వరలక్ష్మి, కోఆర్డినేటర్ డాక్టర్ బి. రజనీ దేవి, సభ్యులు డాక్టర్ రమాదేవి, డాక్టర్ సి. హెచ్. విద్య, డాక్టర్ నాజియా రెహమాన్, కె. అనూష పాల్గొని, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మట్టి గణపతులను పూజించాలని సూచించారు. కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పండుగ వేళ పర్యావరణాన్ని కాపాడాలి

**– గంగవరం రామకృష్ణారెడ్డి**
**-వినాయక చవితి శుభాకాంక్షలు**
**తెలిపిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి**



**వనపర్తి ఆగస్టు 26( నీలగిరి ఎక్స్ ప్రెస్ న్యూస్ ):** వనపర్తి జిల్లా వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ సంఘం (టీడబ్ల్యూజేఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి గంగవరం రామకృష్ణారెడ్డి వినాయక చవితి పర్వదినం సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పండుగల ఆనందాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం ఎంత ముఖ్యమో, అంతే ప్రాధాన్యం పర్యావరణ పరిరక్షణకు ఇవ్వాలని సూచించారు. వినాయక చవితి సందర్భంగా ఎక్కువగా రసాయనాలతో తయారైన ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను ప్రతిష్టించడం వల్ల నీటి వనరులు కాలుష్యం చెంది పర్యావరణానికి హాని కలుగుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి సమస్యలు రాకుండా ప్రతి కుటుంబం మట్టి గణేశులను ప్రతిష్టించడమే సమాజానికి మేలని పిలుపునిచ్చారు. "మన సంప్రదాయం, భక్తి, ఆనందం కాపాడటంతో పాటు పర్యావరణానికి హాని కలగకుండా పండగను జరుపుకోవడం మనందరి బాధ్యత. చిన్నపిల్లలకు కూడా ఈ విషయాన్ని వివరించి, భవిష్యత్తు తరాలకు పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యత తెలియజేయాలి," అని ఆయన అన్నారు. వినాయక చవితి పండుగ హిందూ మత విశిష్టతను ప్రతిబింబించడమే కాక సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వం పెంపొందించే గొప్ప సందేశాన్ని అందిస్తుందని గంగవరం రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. గణపతి బాపా మహత్యాన్ని ప్రతి ఇంటిలో ఆచరణలో నిలబెట్టాలని, భక్తి భావంతో పూజలు నిర్వహించాలని ఆయన ఆకాంక్షించారు. అలాగే పండగల సందర్భంగా శబ్ద కాలుష్యం, ప్లాస్టిక్ వినియోగం, నీటి వృధా తగ్గించే చర్యలు చేపట్టాలని సూచించారు. చెట్లు నాటి వాటిని సంరక్షించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడాలని, ఇది కూడా వినాయక చవితి సందర్భంలో ప్రతి ఒక్కరి సంకల్పంగా మారాలని ఆయన పిలుపునిచ్చారు. వినాయకుని ఆశీస్సులతో ప్రజలందరి జీవితాల్లో సుఖశాంతులు, అభివృద్ధి, ఆనందం నిండిపోవాలని, ప్రతి కుటుంబం సంతోషంగా ఉండాలని గంగవరం రామకృష్ణారెడ్డి ఆకాంక్షించారు.

**గణపతి ప్రతిష్ట శుభముహూర్తాలు**

ఉదయం : 7.30 గంటల నుంచి 9.30 గంటల వరకు

మధ్యాహ్నం : 11.45 గంటల నుంచి 1.15 గంటల వరకు

సాయంత్రం : 4.30 గంటల నుంచి 6.00 గంటల వరకు

పండితులు సూచించిన ఈ సమయాల్లో గణపతిని ప్రతిష్టించడం అత్యుత్తమం అని తెలిపారు.

# నానో యూరియా ప్లస్ వాడితే అధిక దిగుబడి

**– వ్యవసాయ అధికారి ఉమాపతి**



**ఎలిగేడు, ఆగస్టు 26(నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఎలిగేడు మండల వ్యవసాయ అధికారి మేరుగు ఉమాపతి మాట్లాడుతూ, నానో యూరియా ప్లస్ వాడటం ద్వారా రైతులకు బహుళ ప్రయోజనాలు లభిస్తున్నాయని తెలిపారు. 4% నత్రజని ఉన్న పాత నానో యూరియాకు బదులుగా, ఇప్పుడు 20% నత్రజని కలిగిన నానో యూరియా ప్లస్ అందుబాటులోకి వచ్చిందని పేర్కొన్నారు.వరి పంటలో రెండవ దఫా పిచికారిగా ఇతర పురుగుమందులతో కలిపి వాడితే, యూరియాతో పోల్చితే మెరుగైన ఫలితాలు కనిపిస్తున్నాయని వివరించారు. పత్రహరితం, కిరణజన్య సంయోక్రియ సామర్థ్యం పెరగడంతో పాటు, పంట దిగుబడి కూడా పెరుగుతుందని చెప్పారు. సూక్ష్మ పోషకాల లభ్యత పెరిగి, తెగుళ్ల ఉధృతి తగ్గుతుందని తెలిపారు. తక్కువ ధర, తక్కువ ఖర్చుతో పాటు నేల, గాలి, నీటి కాలుష్యాన్ని తగ్గించే లక్షణాలు నానో యూరియా ప్లస్‌కు ఉన్నాయని పేర్కొన్నారు. ఒక్క ఎకరానికి 500 మిల్లీలీటర్ల నానో యూరియా ప్లస్‌ను పిచికారి చేయాలని రైతులకు సూచించారు. పర్యావరణానికి అనుకూలమైన ఈ ఉత్పత్తిని విస్తృతంగా వినియోగించాలని ఆయన సూచించారు.

## ప్రపంచ ఆర్చరీ ఛాంపియన్షిప్‌లో స్వర్ణం సాధించిన చికితకు హైకోర్టు న్యాయవాది అభినందనలు



**ఎలిగేడు, ఆగస్టు 26(నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఎలిగేడు మండలంలోని సుల్తానాపూర్ గ్రామానికి చెందిన తానిపర్తి చికిత, కెనడాలో జరిగిన ప్రపంచ ఆర్చరీ యూత్ ఛాంపియన్షిప్‌లో అండర్-21 మహిళల విభాగంలో స్వర్ణ పతకం సాధించి చరిత్ర సృష్టించింది. ఈ ఘనతతో ఆమె తొలి భారతీయ మహిళా కాంపౌండ్ ఆర్చర్‌గా ప్రపంచ టైటిల్ గెలిచిన క్రీడాకారిణిగా నిలిచింది. ఈ సందర్భంగా హైకోర్టు న్యాయవాది, ఎలిగేడు మండల మాజీ వైస్ ఎంపీపీ బుర్ర వీరస్వామి గౌడ్ అభినందనలు తెలియజేశారు. "చికిత సాధించిన ఈ విజయంతో దేశానికి, రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచింది. ఆమెను చూసి ఎంతో మంది యువత ప్రేరణ పొందాలి. రాబోయే రోజుల్లో చికిత మరిన్ని అద్భుత విజయాలు సాధించి తెలంగాణకు, భారత్‌కు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నాను" అని ఆయన పేర్కొన్నారు. చికిత విజయం భారత యువ ఆర్చర్ల ప్రతిభను ప్రపంచానికి చాటిచెప్పింది. ఈ ఘనత ఆమెకు మాత్రమే కాదు, తెలంగాణ రాష్ట్రానికి కూడా గౌరవాన్ని తీసుకొచ్చింది.

# యూరియా కొరతపై రైతుల ఆవేదన

**బీజేపీ నేతల ఆధ్వర్యంలో మెమొరాండం**



**మాడుగుల, ఆగస్టు 26(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** మాడుగుల మండల కేంద్రంలో వరి, పత్తి పంటలు సాగు చేస్తున్న రైతులు యూరియా కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సకాలంలో అడుగు మందులు అందకపోవడంతో పంటలపై ప్రభావం పడుతుందని వారు వాపోతున్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు అవసరమైన యూరియా సరఫరా చేసినప్పటికీ, రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని రైతులు ఆరోపిస్తున్నారు. అరకొరగా అందిన యూరియా బస్తాలను నామమాత్రంగా పంపిణీ చేసి, మిగిలిన వాటిని బ్లాక్ మార్కెట్‌లో అధిక ధరలకు విక్రయిస్తున్నారని రైతులు తెలిపారు. ఈ నేపథ్యంలో బీజేపీ మండల అధ్యక్షులు నల్లకాసుల పెద్దయ్య యాదవ్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో మెమొరాండం సమర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే యూరియా సరఫరా మెరుగుపరచి, బ్లాక్ మార్కెట్‌ను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ఎరుకలి కాటం గౌడ్, కడారి జంగయ్య యాదవ్, సిరగోని జంగయ్య, ఈర్లపల్లి మధు, మెట్టు శ్రీనివాస్ గౌడ్, గజ్జ నిరంజన్ గౌడ్, కాగల విష్ణు యాదవ్, కమలేష్, మట్టా యాదయ్య, భూపేష్ చారి, యువమోర్చా నాయకులు దామర్ల అశోక్, ఆదిమల గిరి, నేనావత్ భాస్కర్ నాయక్, కడారి గోవర్ధన్, ఇరువెంటి శివ తదితరులు పాల్గొన్నారు.

# ఎలిగేడులో వినాయక చవితి ఏర్పాట్లు పూర్తి

**అధికారుల సమీక్ష**



**ఎలిగేడు, ఆగస్టు 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని ఎలిగేడు మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఎమ్మార్వో యాకన్న, ఎంపీడీవో భాస్కరరావు తెలిపారు. మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పండుగ ఏర్పాట్లపై సమీక్ష జరిగింది. ఈ సందర్భంగా వారు మండపాల వద్ద పరిశుభ్రత పాటించాలనీ, విద్యుత్ సమస్యలు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎస్ఐ సత్యనారాయణ మాట్లాడుతూ, మండపం నిర్వాహకులు ఆన్లైన్ ద్వారా అప్లికేషన్ చేసుకోవాలని, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. తదుపరి ఎంపీడీవో భాస్కరరావు, ఏపీఎం, కార్యదర్శులతో కలిసి పనుల జాతరకు సంబంధించిన తీర్మానాలు, పనుల ప్రారంభంపై దిశానిర్దేశం చేశారు. పీఎంఎవై అప్ ఇళ్లకు సంబంధించి ఫోటో కాప్చర్ త్వరగా పూర్తి చేయాలని కార్యదర్శులకు ఆదేశించారు. ఈ సమావేశంలో గ్రామాల కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. పండుగను శాంతియుతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు అధికారులు సమగ్రంగా చర్యలు తీసుకుంటున్నారు.

# గ్రామాల్లో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందడి



**ఎలిగేడు, ఆగస్టు 26(నీలగిరి ఎక్స్ ప్రెస్** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని ఎలిగేడు మండల కేంద్రంతో పాటు 12 గ్రామాల్లో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరగనున్నాయి. పలు ఆలయాల కమిటీలు, యువత ఉత్సాహంగా ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. మండపాల నిర్మాణం, విద్యుత్ దీపాల అలంకరణతో గ్రామాలు పండుగ వాతావరణంలో మునిగిపోయాయి. నేటి నుంచి ప్రారంభమయ్యే ఉత్సవాల్లో విగ్రహాలను ఊరేగింపుగా తీసుకురావడానికి బ్యాండ్, తీన్‌మార్ మేళాలు బుక్ చేయడం జరిగింది. మండపాల్లో వినాయక విగ్రహ ప్రతిష్టాపనకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఆలయాలు, పూజా ప్రదేశాలు విద్యుత్ దీపాలతో మెరిసిపోతున్నాయి. భక్తులు సులభంగా దర్శించుకునేందుకు అవసరమైన ఏర్పాట్లు కమిటీలు చేపట్టాయి. నవరాత్రుల రోజుల్లో అన్నదానం, కుంకుమ పూజలు నిర్వహించడంతో పాటు, లడ్డూలు వంటి ప్రసాదాలను పెద్దఎత్తున తయారు చేస్తున్నారు. గ్రామాల్లో భక్తి, ఆనందం, ఐక్యతకు అద్దం పడేలా ఈ ఉత్సవాలు కొనసాగనున్నాయి.

# లయన్ క్లబ్ ఆఫ్ మిత్ర ఆధ్వర్యంలో మట్టి గణపతుల పంపిణీ



**దేవరకొండ, ఆగస్టు 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని దేవరకొండలో లయన్ క్లబ్ ఆఫ్ మిత్ర ఆధ్వర్యంలో పర్యావరణహిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. పండుగను సాంప్రదాయబద్ధంగా, ప్రకృతి అనుగుణంగా జరుపుకోవాలన్న సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని ముందస్తుగా చేపట్టారు. ఈ సందర్భంగా క్లబ్ ప్రెసిడెంట్ ఇడం రాములు, ప్రధాన కార్యదర్శి మాత్రం చంద్రమౌళి, జెడ్ సి వనం శ్రీనివాసులు, చేపూరి భీష్మ చారి, చేరిపెల్లి ఎల్లయ్య, శ్రీరామోజు శ్రీనివాస చారి, ఎస్.బి. నిరంజన్ తదితరులు పాల్గొని మట్టి గణపతుల ప్రాముఖ్యతను వివరించారు.

## ప్రగతి నగర్ నిమజ్జన కొలనులో ఏర్పాట్లను పరిశీలించిన కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు, సీఐ



**హైదర్ నగర్, ఆగస్టు 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)** హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని ప్రగతి నగర్ రోడ్, ఆంబీర్ చెరువు వద్ద వినాయక నిమజ్జన కొలనులో ఏర్పాట్లను గౌరవ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పరిశీలించారు. కెపిహెచ్బి సీఐ, ట్రాఫిక్ ఎస్ఐ, జిహెచ్ఎంసి ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్, శానిటేషన్ శాఖల అధికారులతో కలిసి నిమజ్జన ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా శ్రీనివాస రావు మాట్లాడుతూ, నిమజ్జన కార్యక్రమం శాంతియుతంగా, భక్తి శ్రద్ధలతో జరగాలని, ప్రజలు నిబంధనలు పాటిస్తూ అధికారుల సూచనల మేరకు పాల్గొనాలని సూచించారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కెపిహెచ్బి సీఐ రాజశేఖర్ రెడ్డి, ట్రాఫిక్ సీఐ మాధవ్ రెడ్డి, జిహెచ్ఎంసి ఏఈ రాజీవ్, వర్క్ ఇన్స్పెక్టర్ మహదేవ్, ఎలక్ట్రికల్ డీఈ స్వప్న, ఇన్చార్జి సుధాకర్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. నిమజ్జన ఏర్పాట్లపై సమగ్ర సమీక్షతో ప్రజలకు సౌకర్యవంతమైన పూజా వాతావరణం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు.

## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించిన గ్రామీణ బ్యాంక్



**దండుమైలారం, ఆగస్టు 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)** దండుమైలారం టీఎస్ఆర్ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో జిహెచ్ఎం గోవర్ధన్ ఆధ్వర్యంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ నిర్వహించిన ఆర్థిక అక్షరాస్యత & పొదుపు అవశ్యకత కార్యక్రమంలో రిటైర్డ్ మేనేజర్ రంగస్వామి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.విద్యార్థులకు విలువైన సూచనలు, సలహాలు అందించడంతో పాటు బ్యాంక్ ఖాతాలు ఓపెన్ చేయించి, సమాజం పాఠశాలకు వచ్చి విద్యార్థులకు ఉపయోగపడే చక్కటి కార్యక్రమంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో మేనేజర్ భాను ప్రకాష్, కృష్ణ, ప్రవీణ్, పాఠశాల టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వాసవి వనిత క్లబ్ తరపున మట్టి గణపతుల పంపిణీ



**కరీంనగర్, ఆగస్టు 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)** కరీంనగర్‌లో వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ 50 మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షురాలు రజిత నేతృత్వంలో ఎండోమెంట్ కమిషనర్ సుప్రియ, ఆలయ ఈఓ వుదతల వెంకన్న, వాసవి క్లబ్ సభ్యులు, పూజారులు, భక్తులు పాల్గొన్నారు.

# భద్రాద్రి జిల్లా డీఎస్సీడిఓ గా శ్రీలత... పదవీ బాధ్యతల స్వీకరణ...

**కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన డిఎస్ సిడిఓ..**




**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారిగా శ్రీమతి ఏ.శ్రీలతను నియమిస్తూ షెడ్యూల్ కులాల అభివృద్ధి సంక్షేమ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. కొత్తగూడెంలోని సిబ్బంది సమక్షంలో, డీఎస్సీడీవో కార్యాలయంలో శ్రీలత మంగళవారం బాధ్యతలు స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా డిప్యూటీ డైరెక్టర్ శ్రీమతి అనసూయ వారిని సాదరంగా ఆహ్వానించడం జరిగింది. అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ను మరియు అదనపు కలెక్టర్ శ్రీ వేణు గోపాల్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇవ్వడం జరిగింది.

## యూరియా సరఫరాపై పాలమూరు కలెక్టర్ కార్యాలయంలో మంత్రి జూపల్లి అధ్యక్షతన సమీక్ష



**పాలమూరు, ఆగస్టు 26(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం రాష్ట్ర ఆబ్కారీ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అధ్యక్షతన యూరియా సరఫరా అంశంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణ రెడ్డి, పలువురు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నారాయణ రెడ్డి మాట్లాడుతూ, కల్వకుర్తి నియోజకవర్గంలో వర్షాలు అధికంగా కురవడంతో సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగిందని, పత్తి, మొక్కజొన్న, కందులు, మినుములు, వరి పంటల సాగు వేల ఎకరాలకు విస్తరించిందని తెలిపారు. రైతులకు యూరియా అత్యవసరమైందని, సరిపడా మోతాదులో కేటాయించాలని కోరారు. మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు స్పందిస్తూ, రెండు రోజుల్లో అధిక మొత్తంలో యూరియా సరఫరా జరిగేలా చర్యలు తీసుకుంటామని, ఏ ఒక్క రైతు కూడా ఇబ్బంది పడకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. "ప్రతిపక్షాలు అనవసరంగా కుట్రలు చేస్తున్నాయి" అని వ్యాఖ్యానించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్‌లు, ఎస్పీలు, వ్యవసాయ, పోలీస్, సహకార శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సమగ్ర చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.

## మట్టి గణపతితో నూతన తహసిల్దార్‌కు స్వాగతం



**మహేశ్వరం, ఆగస్టు 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మహేశ్వరం మండల కేంద్రంలో నూతన తహసిల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన చిన్న అప్పలనాయుడుకు స్థానిక నాయకులు మట్టి గణపతితో స్వాగతం పలికారు. అమీర్పేట్ గ్రామానికి చెందిన మాజీ వార్డు మెంబర్ కడల భాస్కర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం మండల్ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు రాజు, సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర నవీన్ కుమార్, ఆవుల రమేష్, ఇమ్మడి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతులతో పర్యావరణ పరిరక్షణకు పిలుపు



**తుక్కుగూడ, ఆగస్టు 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మహేశ్వరం మండలం తుక్కుగూడ మున్సిపాలిటీ సర్దార్ నగర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు సమతా ప్రకాష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "మట్టి గణపతిని పూజిద్దాం, పర్యావరణాన్ని కాపాడుదాం" అంటూ విద్యార్థులకు మట్టి విగ్రహాలను అందజేశారు. పిఓపి వినాయకుల వల్ల కలిగే నీటి కాలుష్యాన్ని నివారించాలంటే ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను పూజించాలని సూచించారు.

# హైకోర్టు తీర్పుతో... సాదాబైనామాలకు శాశ్వత హక్కులు...

**-9 లక్షల మంది రైతులకు మేలు...**
**-10 లక్షల ఎకరాలకు 13-బి ప్రొసీడింగ్‌లు..**
**-తెలంగాణ వ్యాప్తంగా తగ్గనున్న భూ వివాదాల..**
**-తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వి.లచ్చిరెడ్డి..**



**హైదరాబాద్, ఆగస్టు 26(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
సాదాబైనా పెండింగ్ దరఖాస్తుల కేసులో రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం తీర్పుతో సాదాబైనామాలకు శాశ్వత హక్కులు లభిస్తాయని తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వి.లచ్చిరెడ్డి, డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కె.రామకృష్ణ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. హైకోర్టు చారిత్రాత్మక తీర్పుతో రాష్ట్రంలో సుమారు 9 లక్షల 894 మంది రైతులకు మేలు జరగడంతో పాటు సుమారు 10 లక్షల ఎకరాల భూములకు 13-బి ప్రొసీడింగ్స్ జారీ అవుతాయని ఆయన ఆకాంక్షించారు. ఈ ప్రక్రియ సంపూర్ణం అయితే తెలంగాణలో చాలా వరకు భూ వివాదాలు తగ్గుతాయని లచ్చిరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. వాస్తవానికి తెలంగాణ ప్రాంతంలో నోటి మాట, తెల్లకాగితాలు, బాండ్ పేపర్లపై ఒప్పందాలతో భూములపై క్రయవిక్రయాలు చేయడం గతంలో సర్వసాధారణం. ఇలా కొనుగోలు చేసిన భూములను తదనంతరం రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ చేయించుకోనట్లైతే ఆ భూములను సాదాబైనామాలు అంటారు. సాదాబైనామ పత్రాలున్న రైతులందరికీ 13-బి ప్రొసీడింగ్‌లను జారీ చేసి పట్టాదారు పాసు పుస్తకాలను అందిస్తామని ప్రభుత్వం గతంలో ప్రకటించినట్లుగానే 2014 జూన్ 2 కంటే ముందు తెల్లకాగితం ద్వారా కొనుగోలు చేసిన భూములను క్రమబద్ధీకరణలో భాగంగా అర్హులైన రైతుల నుంచి (పట్టణాల్లో అవకాశం లేదు) దరఖాస్తులను స్వీకరించారు. మొదటి విడతలో సుమారు 12,64000 మంది రైతుల నుంచి మీ సేవ కేంద్రాల ద్వారా దరఖాస్తులను స్వీకరించి తెలంగాణ భూమి హక్కులు, పట్టాదారు పానుపుస్తకం చట్టం-1971 ప్రకారం ఆర్హులైన రైతులకు 13-బి ప్రొసీడింగ్‌లను జారీ చేయడంతో పాటు సుమారు 6లక్షల మందికి పట్టాదారు పాసుపుస్తకాలను అంతదించారు. అయితే తదనంతరం రైతుల నుంచి వచ్చిన వినతుల మేరకు సాదాబైనామాలకు మరోమారు ఆవకాశం ఇవ్వాలని అప్పటి ప్రభుత్వం 2021 అక్టోబర్ 18వ తేదీన సాదాబైనామాల క్రమబద్ధీకరణకు అనుమతినిస్తూ జీవో-112ను విడుదల చేసింది. అక్టోబర్ 30వ తేదీ వరకు అర్హులైన రైతులు దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం ఆ ఉత్తర్వులలో స్పష్టం చేసింది. ఇందులో భాగంగా అక్టోబర్ 30వ తేదీ వరకు సుమారు 2,26,693 దరఖాస్తులు వచ్చాయి. అయితే ప్రభుత్వం మళ్లీ 2020 నవంబర్ 10వ తేదీ వరకు దరఖాస్తుల స్వీకరణ గడువును పెంచుతూ అక్టోబర్ 30వ తేదీన అదేశాలు జారీ చేసింది. 2020 అక్టోబర్ 30వ తేదీ నుంచి నవంబర్ 10వ తేదీ వరకు కేవలం 11 రోజుల వ్యవధిలో సుమారు 6,74,201 దరఖాస్తులు వచ్చాయని, సాదాబైనామాల రెండవ విడత క్రమబద్ధీకరణకు మొత్తం 9,00,894 లక్షం దరఖాస్తులు వచ్చాయని గతంలో ప్రభుత్వం ప్రకటించింది. 2020 అక్టోబర్ 30వ తేదీన తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో నూతన ఆర్ ఓఆర్ (రికార్డు ఆఫ్ రైట్-2020) చట్టంను అమల్లోకి. తీసుకువచ్చింది. నూతన చట్టం అమల్లోకి వచ్చిన తరువాత రద్దయిన ఆర్.ఓ.ఆర్ చట్టం ప్రకారం సాదాబైనామాల దరఖాస్తులను ఎలా స్వీకరిస్తారని, ప్రభుత్వ ఉత్తర్వులను రద్దు చేయాలని ఓ వ్యక్తి హైకోర్టులో ఫిల్ దాఖలు చేశారు. ఈ ఫిల్ పై విచారణ చేసిన హైకోర్టు 2020 అక్టోబర్ 29వ తేదీ తరువాత వచ్చిన దరఖాస్తులపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ అక్టోబర్ 29వ తేదీలోపు స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి 13-బి పత్రాలను జారీ చేయవచ్చని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులిచ్చింది. కానీ అవి అమలుకు నోచుకోలేదు. తాజాగా 2020 అక్టోబర్ 30వ తేదీ లోపు స్వీకరించిన 2,26,693 దరఖాస్తులను, అక్టోబర్ 30వ తేదీ నుంచి నవంబర్ 10వ తేదీ వరకు స్వీకరించిన దరఖాస్తులను తెలంగాణ రికార్డు ఆఫ్ రైట్ ప్రకారం సాదాబైనామాలను క్రమబద్ధీకరించవచ్చని హైకోర్టు తీర్పు వెల్లడించింది. ఈ తీర్పుతో సాదాబైనామా రైతులకు ఊరట లభిస్తుందని లచ్చిరెడ్డి తెలిపారు.

# ఘనంగా ముగిసిన శ్రీ కృష్ణాష్టమి వేడుకలు..

**-11 రోజులపాటు అట్టహాసంగా జరిగిన ఉత్సవాలు...**





**దిల్సుక్ నగర్, ఆగస్టు 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
చైతన్యపురి లోని ప్రభాత్ నగర్, బాబు కాంప్లెక్స్, ఫణిగిరి కాలనీ, కొత్తపేట, కొత్తపేట చౌరస్తా, జైన్ మందిర్ కాలనీల వీధుల గుండా, పల్లకి మహోత్సవం అత్యంత మనోహరంగా, పూలతో అంగరంగ వైభవంగా అలంకరించిన పల్లకీలో, రంగురంగుల విద్యుత్తు దీపాలంకరణల వెలుగులతో, మంగళ వాయిద్యముల మధ్య, భక్తి పాటల కోలాటముల కోలాహలంతోను, శ్రీకృష్ణ భక్తి పాటల నృత్యములతో, ప్రథమ దైవ గ్రంథము, పరమ పవిత్రమైన భగవద్గీత గ్రంథంలోని శ్లోకములను పఠిస్తుండగా, మూడు ఆత్మలకు గుర్తుగా చిన్నారులు ముగ్గురు కృష్ణులు మరియు రాధ, గోపికల వేషధారణలతో పల్లకి ముందు నడుస్తుండగా, భక్తుల భుజస్కంధాలపై దేవదేవుడైన శ్రీకృష్ణ భగవానుడు, ఊరేగుతుండగా, ప్రజలు పల్లకి ముందు బిందెలతో నీళ్లు ఆరబోసి, కొబ్బరికాయలు, అగరవత్తులు, హారతి కర్పూరం, పూలు మరియు పండ్లు సమర్పించి స్వామివారి పల్లకిని స్వయంగా వారి భుజాలపై మోసి, తీర్థ ప్రసాదములు స్వీకరించి, ఆనందంతో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీకృష్ణ భగవానుని పల్లకి మహోత్సవం మరియు ఊరు ఎరిగింపు అనగా ఊరేగింపు కార్యక్రమం ఆద్యంతము భక్తుల మరియు ప్రజల ఆనందోత్సవాలతో దిగ్విజయంగా ముగిసినది. ప్రజలందరూ శ్రీకృష్ణుని నిజ భావము తెలియాలంటే త్రైత సిద్ధాంత భగవద్గీత చదవాలని మరియు ఈరోజుతో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ముగిసినట్లు నిర్వాహకులు ప్రకటించారు.

# మట్టి గణపతులతో పర్యావరణానికి పూజ

**– సునీల్ రావు**



**కరీంనగర్, ఆగస్టు 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కరీంనగర్ 33వ డివిజన్ భగత్ నగర్‌లో మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ జరిగింది. నగరపాలక సంస్థ విగ్రహాలతో పాటు మరో 300 విగ్రహాలు స్వయంగా కొనుగోలు చేసి ప్రజలకు ఉచితంగా అందించారు. 'పండుగ ఉత్సాహంతో పాటు పర్యావరణ పరిరక్షణ కూడా అవసరం" అని పేర్కొన్న ఆయన, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు నీటి కాలుష్యానికి కారణమవుతాయని, భవిష్యత్ తరాలకు శుభ్రమైన వాతావరణం అందించాలంటే మట్టి గణపతులే శ్రేష్ఠం అని సూచించారు. 31వ డివిజన్‌లో లెక్కల వేణు-స్వప్న ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మహిళలు, కాలనీవాసులు పాల్గొన్నారు. నిమజ్జన సమయంలో ప్రభుత్వ మార్గదర్శకాలు పాటించాలని, శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల సహకారం అవసరమని పిలుపునిచ్చారు.

# మట్టి గణపతిని పూజిద్దాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

**చింతల రవికుమార్ గుప్త**



**ఎల్బీనగర్,ఆగస్టు 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మట్టి వినాయకుడి ప్రతిమ ఏర్పాటుతో పర్యావరణాన్ని కాపాడిన వాళ్లమవుతమని తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాజకీయ కమిటీ చైర్మన్ చింతల రవికుమార్ గుప్త అన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు, కాలుష్యాన్ని నియంత్రించేందుకు ప్రతి ఏడాది మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తున్న వనస్థలిపురం వాస్తవ్యులు ప్రముఖ వ్యాపార వేత వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ ఇంచార్జి అత్తులూరి మల్లికార్జున కాలుష్య నివారణలో భాగంగా మట్టి విగ్రహాలానే పూజించాలి అని ప్రజల్లో అవగాహనా పెంచడమే కాకుండా తన సొంత నిధులతో మట్టి వినాయక విగ్రహలు మరియు లడ్డు లు ఉచితంగా పంపిణి కారిక్రమానికి ముఖ్య అతిధిగా తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాజకీయ కమిటీ చైర్మన్ చింతల రవికుమార్ గుప్త పాల్గొని పంపిణి చేశారు. ఈ సంధ్బంగా రవికుమార్ మాట్లాడుతూ....ప్రకృతి హితమే పండగల పరమార్థమన్నారు. ఆయా సంస్కృతి, సాంప్రదాయాల పరిరక్షణకు పాటుపడటంతో పాటు ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతను మరచిపోవద్దన్నారు. వినాయక చవితి ఉత్సవాల్లో పర్యావరణ హిత గణపతులకు ప్రాధాన్యమిచ్చి భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, నీరు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ శాతవాహన తరపున మట్టి గణపతుల పంపిణీ



**కరీంనగర్, ఆగస్టు 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కరీంనగర్ ప్రకాశం గంజ్ శ్రీ వరసిద్ధి వినాయక గుడి వద్ద వాసవి క్లబ్ డీవి107 ఏ శాతవాహన ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. క్లబ్ సభ్యులు ఎలగందుల మునిందర్, పైడా మారుతి, బోల్నాని లక్ష్మణ్, కొంజర్ల నవీన్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన వారందరికీ క్లబ్ తరపున కృతజ్ఞతలు తెలిపారు.

# జగిత్యాలలో యూరియా సమీక్ష

**– రైతులకు సరిపడా సరఫరా చేస్తాం: మంత్రి లక్ష్మణ్ కుమార్**




**జగిత్యాల, ఆగస్టు 26(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జగిత్యాల కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. 2024–25లో కేంద్రం నుంచి రాష్ట్రానికి వచ్చిన యూరియా 25,500 మె.టన్నులకే పరిమితమైందని, గతంతో పోలిస్తే 2,000 మె.టన్నుల కొరత ఏర్పడిందని మంత్రి తెలిపారు. ముడి సరుకు దిగుమతి తగ్గడమే కారణమని వివరించారు. జిల్లాలో 90 శాతం ప్రజలు వ్యవసాయంపై ఆధారపడుతున్నారని, ముందుగా పంటలు వేసిన రైతులకు యూరియా అందించామని, ఆలస్యంగా విత్తిన రైతులకు కొరత ఏర్పడిందని చెప్పారు. ముఖ్యమంత్రి ఇప్పటికే కేంద్ర మంత్రులను కలిసినట్టు పేర్కొంటూ, “రైతులకు సరిపడా యూరియా అందిస్తాం, ఎలాంటి ఆందోళన అవసరం లేదు” అని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్, బీజేపీ నేతలు రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు.

# తేరాపంతీ జైన్ ఉపవాస దీక్షకు ముఖ్య అతిథిగా ఈటల రాజేందర్



**సికింద్రాబాద్, ఆగస్టు 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
సికింద్రాబాద్ రాజరాజేశ్వర గార్డెన్‌లో తేరాపంతీ జైన్ ఆధ్వర్యంలో నిర్వహించిన నవరాత్రి ఉపవాస దీక్ష కార్యక్రమానికి మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన జైన్ సమాజం సేవా కార్యక్రమాలను ప్రశంసిస్తూ, ఉపవాస దీక్షలో పాల్గొన్నవారికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బానుక నర్మద మల్లికార్జున్, సుశీల్ సంచేటి, హేమంత్ సంచేటి, ముకేష్ చోరీదా, బాబులాల్ బైద్, పవన్ నహత తదితరులు పాల్గొన్నారు.

# కిడ్స్ గురుకుల్ స్కూల్‌లో మట్టి గణపతుల పంపిణీ



**కరీంనగర్, ఆగస్టు 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కరీంనగర్ భగత్ నగర్‌లో కిడ్స్ గురుకుల్ స్కూల్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. స్కూల్ చైర్మన్ అక్కినపల్లి అనిలకుమార్ విద్యార్థులు, తల్లిదండ్రులకు విగ్రహాలు అందజేస్తూ, పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి గణపతులను ప్రతిష్ఠించాలని సూచించారు. మండపాల్లో సనాతన ధర్మాన్ని చాటే పాటలు, నృత్యాలు ఉండాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ శ్రీలత, అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

# హామీల అమలుపై బీజేపీ డిమాండ్

**హుస్నాబాద్ తహసీల్దార్‌కు వినతిపత్రం**




**హుస్నాబాద్, ఆగస్టు 26(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
హుస్నాబాద్ తహసీల్దార్ కార్యాలయంలో బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి గాదాసు రాంప్రసాద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుపై వినతిపత్రం అందజేశారు. “20 నెలలు గడిచినా మహిళలకు 2500, వృద్ధులకు 4000, వ్యవసాయ కూలీలకు 12,000, విద్యార్థులకు 5 లక్షల విద్యా భరోసా కార్డు, ఇంటర్నేషనల్ స్కూల్‌లు వంటి హామీలు నెరవేర్చలేదు” అని విమర్శించారు. హామీలు అమలు చేయకపోతే బీజేపీ పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో బోడిగే వెంకటేష్, వెల్పుల నాగార్జున్, కాదాసు దీపికా, బొప్పి శెట్టి సాయిరాం, బుర్ర రాజు, అనంతస్వామి, సంతోష్, శ్రీనివాస్, శారద, నరేష్, లక్ష్మణ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదుల రక్షణకు అడ్వకేట్ యాక్ట్ అమలు చేయాలి

**–హుస్నాబాద్ కోర్టు ఎదుట ధర్నా**



**హుస్నాబాద్, ఆగస్టు 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
హుస్నాబాద్ కోర్టు ఎదుట న్యాయవాదులు ధర్నా చేపట్టి, కూకట్‌పల్లి కోర్టులో న్యాయవాది శ్రీకాంత్‌పై దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. న్యాయవాదుల రక్షణ కోసం అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలు చేయాలని కోరుతూ, “ప్రజల హక్కుల కోసం పోరాడే న్యాయవాదులకే రక్షణ లేకపోవడం బాధాకరం” అని ఆవేదన వ్యక్తం చేశారు.

# జాతీయ బీసీ మైనార్టీ అధ్యక్షుడిగా మహమ్మద్ అంజద్



**కరీంనగర్, ఆగస్టు 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కరీంనగర్‌కు చెందిన మహమ్మద్ అంజద్ను జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా బీసీ మైనార్టీ అధ్యక్షుడిగా రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య నియమించారు. ఈ సందర్భంగా అంజద్ మాట్లాడుతూ, “బీసీలకు న్యాయం జరిగేలా కృషి చేస్తాను” అని తెలిపారు. తన నియామకానికి సహకరించిన చిగుర్ల శ్రీనివాస్, ఆది మల్లేశం, నితిన్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# దొంగ ఓట్లపై బండి సంజయ్ ఘాటు వ్యాఖ్యలు



**కరీంనగర్, ఆగస్టు 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కరీంనగర్‌లో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్ చేసిన “దొంగ ఓట్లు” ఆరోపణలపై కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్రంగా స్పందించారు. అధికారంలో ఉన్నది కాంగ్రెస్ కాబట్టి దొంగ ఓట్ల జాబితాను బయటపెట్టి, అసెంబ్లీని రద్దు చేసి ఎన్నికలకు వెళదాం అని సవాల్ విసిరారు. “ఒకవేళ కాంగ్రెస్ గెలిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటా” అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. 20 నెలల పాలనలో పంచాయతీలకు ఒక్క పైసా కూడా ఇవ్వని పార్టీ కాంగ్రెస్ అని విమర్శించారు. బీజేపీ హిందూ ఓటు బ్యాంకుతో గెలుస్తుందని, తెలంగాణలోనూ అదే బలంగా నిర్మిస్తామని స్పష్టం చేశారు. మహేశ్ గౌడ్‌ను “గజినీ” పాత్రతో పోల్చుతూ, ఆయన వ్యాఖ్యలు ప్రజలను అవమానించేలా ఉన్నాయని మండిపడ్డారు. రోహింగ్యా వలసదారులపై చర్యలు తీసుకోవాల్సింది రాష్ట్ర ప్రభుత్వమేనని, కేంద్రం ఇప్పటికే సరిహద్దుల్లో ఫెన్సింగ్ నిర్మిస్తోందని తెలిపారు. మతం పేరుతో ఓట్లు అడిగే కాంగ్రెస్ నాయకులపై తీవ్ర విమర్శలు చేస్తూ, బీజేపీ మాత్రం సనాతన ధర్మ పరిరక్షణ కోసం నిరంతరం పోరాడుతుందని బండి సంజయ్ స్పష్టం చేశారు.

# డిండి లో ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి బోనాలు



**దేవరకొండ,ఆగస్టు 26. (నీలగిరి ఎక్స్ ప్రెస్).**
నల్లగొండ జిల్లా డిండి మండలం కేంద్రంలోని ఎస్సీ కాలనీలో మంగళవారం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కి బోనాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహిళలు బోనం ఎత్తుకొని డప్పు చప్పుళ్లతో డిజె సప్పులతో బొడ్రాయి దగ్గరికి వెళ్లి మొక్కలు చెల్లించుకుని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం దగ్గర పిల్ల పాపలతో కుటుంబ సమేతంగా బోనం నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. రేణుక ఎల్లమ్మ తల్లికి ప్రతి ఏడాది లాగా ఈ ఏడాది కూడా అంగరంగ వైభవంగా భక్త శ్రద్ధలతో జరుపుకోవడం సంతోషంగా ఉందని వేడుకున్నారు. ఈ సందర్భంగా పాడి పంటలతో, పిల్ల పాపలతో సుఖ సంతోషాలతో ఉండాలని మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించి ముక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో హుస్సేన్, సాయిలు, రామస్వామి, గంగయ్య, యాదగిరి, వెంకటయ్య, బాలయ్య, వెంకటయ్య, గోవర్ధన్, అర్జున్, ఉతుకాంత్, రాములు, కె, రాము, తేజ, గణేష్, సాయిబాబు, వెంకటేష్, మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# అందెల కు బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి ఆహ్వానం



**బాలాపూర్,ఆగస్టు 26(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం లో... నేటి నుండి ప్రారంభం కానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రసిద్ధిగాంచిన బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి నిర్వహించనున్న ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొనవలసిందిగా రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు ని నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించిన ఉత్సవ సమితి అధ్యక్షులు కళ్లెం నిరంజన్ రెడ్డి . ఈ కార్యక్రమంలో బాలాపూర్ గ్రామస్తులు నవారు శ్రీనివాస రెడ్డి, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కళ్లెం లక్ష్మా రెడ్డి, కొంతం సంపత్ రెడ్డి, రావుల మల్లేష్, శంకర్ రెడ్డి, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణపతుల పంపిణీలో పాల్గొన్న డీసీపీ సునీత రెడ్డి



**తుక్కుగూడ, ఆగస్టు 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మహేశ్వరం మండలం తుక్కుగూడ మున్సిపాలిటీలో సీఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించిన మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమానికి డీసీపీ సునీత రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విగ్రహాలను అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు ఆమెకు మట్టి గణపతిని అందజేసి, మండలంలో శాంతి భద్రతలు కాపాడాలని కోరారు. సీఐ మాట్లాడుతూ, పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వివిధ పార్టీ నాయకులు పాల్గొని డీసీపీకి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

# డయాలసిస్ పై అవగాహన కల్పించిన అపెక్స్ సెంటర్

**షాద్ నగర్, ఆగస్టు 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**



షాద్నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలోని అపెక్స్ డయాలసిస్ సెంటర్ ఆధ్వర్యంలో డయాలసిస్ చికిత్స పొందుతున్న రోగులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సెంటర్ ఇంచార్జ్ రాజశేఖర్ మాట్లాడుతూ, కిడ్నీ విఫలమైనప్పుడు శరీరంలోని వ్యర్థాలు, ఉప్పు, అదనపు ద్రవాలను తొలగించేందుకు డయాలసిస్ అవసరమవుతుందని వివరించారు. అధిక సోడియం, పొటాషియం వంటి ఎలక్ట్రోలైట్లను సమతుల్యంగా ఉంచడంలో డయాలసిస్ కీలక పాత్ర పోషిస్తుందని ఆయన తెలిపారు. షాద్నగర్ సెంటర్‌లో రోజూ 18%–%20 మందికి చికిత్స అందిస్తున్నామని, నెలకు సుమారు 480 డయాలసిస్ సెషన్లు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. ప్రజలు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాజశేఖర్ సూచించారు. కార్యక్రమంలో స్టాఫ్ నర్సులు నాగమణి, పద్మ, టెక్నీషియన్ నరేష్ పాల్గొన్నారు.

# పారమితలో ఘనంగా వినాయక చవితి వేడుకలు



**కరీంనగర్, ఆగస్టు 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కరీంనగర్ పారమిత విద్యాసంస్థలలో వినాయక చవితి వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు మట్టి గణపతిని ఊరేగింపుగా తీసుకువచ్చి ప్రతిష్ఠించి పూజలు నిర్వహించారు. నృత్య, గానాలతో ఉత్సవాన్ని అలంకరించారు. మట్టి గణపతి తయారీ పోటీలను నిర్వహించి బహుమతులు అందజేశారు. పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతుల ప్రాముఖ్యతను విద్యార్థులు నినాదాల ద్వారా తెలియజేశారు. చైర్మన్ డా. ఈ. ప్రసాద్ రావు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. డైరెక్టర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పారమిత లిటిల్ జీనియస్ పాఠశాలలో ఘనంగా పౌండేషన్ డే




**కరీంనగర్, ఆగస్టు 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కరీంనగర్‌లోని పారమిత లిటిల్ జీనియస్ పాఠశాల ఆవిర్భావ దినోత్సవాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. పాఠశాల అధినేత డా. ఇనుగంటి ప్రసాదరావు ప్రారంభించిన ఈ వేడుకల్లో చిన్నారులు నృత్య, గానాలతో అలరించారు. నైతిక విలువలు, సంస్కృతి, సంప్రదాయాలతో కూడిన ఒత్తిడి లేని విద్యను అందించాలన్న లక్ష్యంతో 15 ఏళ్ల క్రితం స్థాపించిన ఈ పాఠశాల పౌండేషన్ డే సందర్భంగా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డైరెక్టర్లు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రజా ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి

**కలెక్టర్ కుమార్ దీపక్**



**చెన్నూర్, ఆగస్టు 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మంచిర్యాల జిల్లా చెన్నూర్ మండలంలో ప్రజా సంక్షేమం దృష్ట్యా ఆరోగ్య సేవలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ఆయన, ఆసుపత్రి పరిసరాలు, మందుల నిల్వలు, సేవల నాణ్యతను పరిశీలించారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించిన కలెక్టర్, వైద్యులు సమయపాలన పాటిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు. అమృత్ 2.0, మిషన్ భగీరథ పథకాల ద్వారా ఇంటింటికి త్రాగునీటి సరఫరా వేగవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణతో కలిసి సూచించారు. కస్తూరిబా బాలికల పాఠశాల, జూనియర్ కళాశాలల్లో విద్యా, ఆహార నాణ్యతను పరిశీలించిన కలెక్టర్, విద్యార్థుల ఆరోగ్యం, బోధన పద్ధతులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాడైన ఆర్.ఓ. ప్లాంట్ స్థానంలో కొత్తది ఏర్పాటు చేయాలని, మధ్యాహ్న భోజనంలో పోషకాహారం, శుద్ధమైన నీరు అందించాలని తెలిపారు. అనంతరం 10వ తరగతి, ఇంటర్ విద్యార్థులకు స్వయంగా పాఠ్యాంశాలు బోధించారు.

# సిపిఎస్ రద్దు చేయాలి

**- తపస్ డిమాండ్**



**శంకరపట్నం, ఆగస్టు 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలో తపస్ సభ్యత్వ అభియాన్ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నమనేని తిరుపతిరావు మాట్లాడుతూ, ప్రభుత్వం హామీ ఇచ్చినట్లుగా వెంటనే సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. మెడికల్ రీయంబర్స్మెంట్, పెండింగ్ బిల్లులు, డీఏలు, పీఆర్సీ అమలు, హెచ్ఎం పోస్టుల భర్తీ వంటి అంశాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో కాంగ్రెస్ ఫ్లెక్సీ దహనం ఘటనపై పోలీసులకు ఫిర్యాదు



**కరీంనగర్, ఆగస్టు 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కరీంనగర్ ఇందిరాగాంధీ చౌక్‌లో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌కు స్వాగతంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను బీజేపీ నాయకులు కిరోసిన్ పోసి నిప్పు పెట్టిన ఘటనపై నగర కాంగ్రెస్ అధికార ప్రతినిధి గంగుల దిలీప్ కుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. జనహిత పాదయాత్ర సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను దహనం చేయడం వల్ల పార్టీ ప్రతిష్టకు భంగం కలిగిందని, ఉద్రిక్తత పరిస్థితులు ఏర్పడ్డాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. బీజేపీ నాయకులపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆఫ్ పోలీస్‌కు విజ్ఞప్తి చేశారు.

## గణేష్ మండపాల వద్ద స్వచ్ఛత కార్యక్రమం

**-స్పందించిన కొమ్ము వేణు**



**రామగుండం, ఆగస్టు 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రామగుండం 45 కొత్తది (56) డివిజన్‌లో గణేష్ మండపాల వద్ద చెట్లపొదల తొలగింపు కోసం భక్తుల విజ్ఞప్తికి స్పందించిన తాజా మాజీ కార్పొరేటర్ కొమ్ము వేణు స్వచ్ఛత కార్యక్రమాన్ని మున్సిపల్ సిబ్బందితో చేపట్టారు. ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, ఇంచార్జ్ కమిషనర్, అడిషనల్ కలెక్టర్ అరుణ శ్రీ ఆదేశాల మేరకు చర్యలు తీసుకోవడంతో మండపాల పరిసరాలు శుభ్రంగా మారాయి. డివిజన్ అధ్యక్షుడు గులాం ముస్తఫా అబ్బు మాట్లాడుతూ, ప్రజల ఇబ్బందులు తీర్చేందుకు సహకరించిన అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## వినాయక పూజలో మందు మొక్కల ప్రాముఖ్యతపై వర్క్‌షాప్



**హుస్నాబాద్, ఆగస్టు 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
హుస్నాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బాటనీ విభాగం, ఎన్ఎస్ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో మెడిసినల్ ప్లాంట్స్‌పై ఒక రోజు వర్క్‌షాప్ నిర్వహించారు. వినాయక చవితి పూజలో ఉపయోగించే 21 రకాల మందు మొక్కల విశిష్టతను బాటనీ అసోసియేట్ ప్రొఫెసర్ డా. బాలరాజు విద్యార్థులకు వివరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రిన్సిపల్ ప్రొఫెసర్ విజయగిరి బిక్షపతి, ఆయుర్వేద మొక్కల విలువను గుర్తించి అల్లోపతి వైపు ఎక్కువగా వెళ్లకుండా చిన్నచిన్న ఆరోగ్య సమస్యలకు ఇంటి వద్దే పరిష్కారం పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సేవా దృక్పథంతో వైద్య సేవలు అందించాలి

**కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్, ఆగస్టు 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రైవేట్ ఆసుపత్రుల నిర్వాహకులకు "క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్, పి.ఎన్.డి.టి చట్టం"పై వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ, ప్రభుత్వ-ప్రైవేట్ వైద్యులు సేవా దృక్పథంతో పని చేయాలని సూచించారు. ప్రైవేట్ ఆసుపత్రులు ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, అగ్ని ప్రమాదాల నివారణకు తగిన ఏర్పాట్లు, ఐసీసీ కమిటీలు, అంబులెన్స్ నిల్వకు ప్రత్యేక స్థలాలు ఉండాలని తెలిపారు. మున్సిపల్ శాఖకు చెల్లించాల్సిన ఆస్తి పన్నులను విధిగా చెల్లించాలని సూచించారు. కరీంనగర్ జిల్లాలో సిజేరియన్ కాన్పులు అధికంగా జరుగుతున్నాయని, సాధ్యమైనంత వరకు సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. లింగ నిర్ధారణ, భ్రూణ హత్యలు వెలుగు చూస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ డెలివరీలు 12 శాతం పెరిగాయని వివరించారు. ప్రతి నెల 5వ తేదీ లోపు ఓపీ, ఐపీ నివేదికలు ఆన్లైన్‌లో సమర్పించాలని, ఆరోగ్య మహిళ సేవలు, ఉచిత మందుల వివరాలను ప్రైవేట్ ఆసుపత్రులు డిస్ప్లే చేయాలని ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, అగ్నిమాపక శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్ సనా, ఐఎంఎ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నరేష్, ప్రైవేట్ ఆసుపత్రుల నిర్వాహకులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ ఆరోపణలు తొండి ఆరోపణలే

**-కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**



**కరీంనగర్, ఆగస్టు 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కరీంనగర్‌లో పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్‌పై బండి సంజయ్ చేస్తున్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మండిపడ్డారు. 42 శాతం రిజర్వేషన్, ఓటు చోరీ అంశాలపై తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. బీసీ నాయకుడిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం, కాంగ్రెస్ పార్టీని బిచ్చగాళ్ల పార్టీగా అభివర్ణించడం తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. "దిష్టి బొమ్మలు, ఫ్లెక్సీలు కాలబెట్టడం మొదలుపెడితే తట్టుకోలేరు" అంటూ హెచ్చరించారు. బండి సంజయ్ తన వైఖరిని ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేతన్నల కోసం త్రీ ఫండ్ నిధుల విడుదల



**సిరిసిల్ల, ఆగస్టు 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
సిరిసిల్ల కే కన్వెన్షన్‌లో చేనేత, జౌళి శాఖ ఆధ్వర్యంలో త్రీ ఫండ్ నిధుల విడుదల కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, అది శ్రీనివాస్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని, నేతన్నల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, పలు పథకాల ద్వారా మరింత సహాయం అందిస్తామని తెలిపారు.

## యూరియా కొరతకు కేంద్రమే బాధ్యుడు

**- కాంగ్రెస్ స్టీరింగ్ కమిటీ**



**చిగురుమామిడి, ఆగస్టు 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
చిగురుమామిడి మండలంలో జరిగిన పత్రికా సమావేశంలో కాంగ్రెస్ మండల స్టీరింగ్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, తెలంగాణలో యూరియా కొరతకు కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని ఆరోపించారు. ఖరీఫ్ సీజన్‌కు 9.8 లక్షల మెట్రిక్ టన్నులు అవసరముండగా, ఇప్పటివరకు కేవలం 5.72 లక్షల టన్నులే సరఫరా చేశారని తెలిపారు. కేంద్రం అసమర్థతను కప్పిపుచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వంపై నిందలు వేస్తోందని విమర్శించారు. రైతు భరోసా, రుణమాఫీ వంటి పథకాలతో కాంగ్రెస్ రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తుంటే, బీజేపీ-బీఆర్ఎస్ పార్టీలు బద్నాం చేస్తున్నాయని మండిపడ్డారు. సమావేశంలో గీకురు రవీందర్, చిట్టుమల్ల రవీందర్, ఐరెడ్డి సత్యనారాయణ రెడ్డి, పూదరి వేణుగోపాల్, బోయిని వంశీకృష్ణ, పోలు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఓదెల మల్లన్న ఆలయంలో మంత్రి పాల్గొన్న ప్రమాణ స్వీకారం

**అబ్బాపూర్‌లో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పంపిణీ**



**ఓదెల, ఆగస్టు 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలోని శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు కూడా పాల్గొని కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఓదెల మల్లన్న ఆలయం చారిత్రక ప్రాముఖ్యత కలిగినదిగా పేర్కొన్న మంత్రి, ఇది ప్రజల ఆధ్యాత్మిక జీవనంలో కీలకంగా నిలుస్తుందని అన్నారు. ఇదే రోజు జూలపెల్లి మండలం అబ్బాపూర్ గ్రామంలో 18 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పత్రాలను మంత్రి లక్ష్మణ్ కుమార్ అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత పేదలకు ప్రాధాన్యత ఇస్తూ ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని తెలిపారు. నిర్మాణ దశను ఆన్లైన్‌లో నమోదు చేస్తే బిల్లులు త్వరగా అందేలా చర్యలు తీసుకుంటామని, ఇసుక ఉచితంగా, సిమెంట్ -స్టీల్ ధరలు తగ్గించే ప్రయత్నాలు జరుగుతున్నాయని వివరించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇండ్లు మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హుస్నాబాద్‌లో చెత్త విభజనపై అవగాహన కార్యక్రమం



**హుస్నాబాద్, ఆగస్టు 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
హుస్నాబాద్ పట్టణంలో 100 రోజుల కార్యచరణలో భాగంగా బసిల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డీఆర్సీసీ వద్ద సర్ సీవీ రామన్ స్కూల్ విద్యార్థులకు చెత్త విభజనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పురపాలక సంఘ కమిషనర్ టి. మల్లికార్జున్ ముఖ్య అతిథిగా హాజరై, తడి, పొడి, హానికర చెత్తను వేరు చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు ప్రతి కుటుంబం సహకరించాలన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి స్టీల్ టిఫిన్ బాక్సులు, జ్యూట్ బ్యాగ్‌ల వినియోగాన్ని ప్రోత్సహించాలని సూచించారు. కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ బాల ఎల్లం, పర్యావరణ అధికారి రవికుమార్, బసిల్ ఫౌండేషన్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## న్యాయవాదిపై దాడిని ఖండించిన కరీంనగర్ బార్ అసోసియేషన్



**కూకట్‌పల్లి, ఆగస్టు 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కూకట్‌పల్లి బార్ అసోసియేషన్ న్యాయవాది శ్రీకాంత్‌పై జరిగిన దాడికి నిరసనగా కరీంనగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. జిల్లా కోర్టు ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో అధ్యక్షులు లింగంపల్లి నాగరాజు, ప్రధాన కార్యదర్శి కందుల అరుణ్ కుమార్ నేతృత్వం వహించారు. దాడి వృత్తిపరమైన విధి నిర్వహణ సమయంలో జరిగిందని, ఇది న్యాయవ్యవస్థపై దాడిగా భావిస్తూ తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. సీనియర్ న్యాయవాదులు దాడి చేసిన వారిపై వెంటనే కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. న్యాయవాదుల రక్షణ కోసం ప్రత్యేక చట్టాన్ని రూపొందించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ఈ నిరసనలో బార్ అసోసియేషన్ సభ్యులు, సీనియర్ న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహాశక్తి దేవాలయంలో వినాయక విగ్రహాల ఉచిత పంపిణీ



**కరీంనగర్, ఆగస్టు 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కరీంనగర్ చైతన్యపురిలోని మహాలక్ష్మి దేవాలయంలో వినాయక చవితి సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ ముఖ్య అతిథిగా పాల్గొని 500 మట్టి గణపతులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ సునీల్ రావు, వైశ్య సేవా కేంద్రం ప్రధాన కార్యదర్శి పెద్ద విద్యాసాగర్, అధ్యక్షుడు చిదురు సురేష్, మాజీ కార్పొరేటర్ బండ సుమ రమణారెడ్డి తదితరులు పాల్గొని విజయవంతంగా నిర్వహించారు.

## 130వ రాజ్యాంగ సవరణపై బీఎస్పీ ఆగ్రహం



**కరీంనగర్, ఆగస్టు 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ప్రతిపక్షాలను జైలుకు పంపేందుకు కేంద్రం 130వ రాజ్యాంగ సవరణ తీసుకువస్తోందని హుస్నాబాద్ బీఎస్పీ ఇన్‌చార్జ్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్ ఆరోపించారు. న్యాయవ్యవస్థ, ఎన్నికల సంఘం, పోలీసు వ్యవస్థలు స్వతంత్రంగా ఉండాలని, ప్రతిపక్షాలపై బెదిరింపులకు ఈ సవరణ మార్గం వేస్తోందని విమర్శించారు. బిల్లు తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## పెద్దపల్లిలో మట్టి గణపతుల పంపిణీ

-- పర్యావరణ పరిరక్షణకు పిలుపు



**పెద్దపల్లి, ఆగస్టు26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
పెద్దపల్లి జెండా చౌరస్తా వద్ద మున్సిపాలిటీ ఆధ్వర్యంలో విఘ్నేశ్వర నవరాత్రుల సందర్భంగా మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు పాల్గొని, పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి గణపతులను ప్రతిష్టించాలని ప్రజలకు సూచించారు. పట్టణ అభివృద్ధికి కోట్ల రూపాయలతో చేపట్టిన పనులకు ప్రజల సహకారం అవసరమని, అభివృద్ధి విషయంలో రాజీపడేది లేదని స్పష్టం చేశారు. నవరాత్రులు శాంతియుతంగా జరుపుకోవాలని కోరారు. అనంతరం చిరు వ్యాపారులను కలుసుకుని వారి సమస్యలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కీరదోస పంట షెడ్ నెట్ హౌస్ ను పరిశీలించిన కలెక్టర్.



**తనకల్లు ఆగస్టు 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తనకల్లు మండలం సి.ఆర్.పల్లి గ్రామంలోని కీరదోసకాయ పంట షెడ్‌నెట్ హౌస్‌ను జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్ పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు, ఉద్యానశాఖ అధికారులతో కలెక్టర్ మాట్లాడి పంటల వివరాలు తెలుసుకున్నారు. రైతులు పంటలను తరచూ పర్యవేక్షించాలని, అలాగే ఆదాయం వచ్చే ఉద్యాన పంటలను విస్తృతంగా సాగు చేయాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో డిఆర్డీఏ పీడి నర్సయ్య, సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వాసవి కపుల్స్ క్లబ్ తరఫున మట్టి గణపతుల పంపిణీ



**కరీంనగర్, ఆగస్టు 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
వినాయక చవితి సందర్భంగా కరీంనగర్‌లో వాసవి కపుల్స్ క్లబ్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి దేవాదయ శాఖ కమిషనర్ సుప్రియ, ఆలయ ఈఓ వుదతల వెంకన్న, వాసవి క్లబ్ 107 A రీజియన్ చైర్ పర్సన్ పాత రాధాకృష్ణ, జోన్ చైర్ పర్సన్ బొడ్ల శ్రవణ్ కుమార్, అధ్యక్షులు జిల్లా జగదీష్, కార్యదర్శి సుద్దాల వెంకటేష్, ట్రెజరర్ బండ అజయ్ రాం తదితరులు పాల్గొన్నారు.

## వాసవి దేవాలయంలో మట్టి గణపతుల పంపిణీ



**కరీంనగర్, ఆగస్టు 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కరీంనగర్ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో ఆలయ ట్రస్ట్ ఆధ్వర్యంలో మట్టి గణపతులను భక్తులకు ఉచితంగా పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణకు భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో చైర్మన్ చిట్టుమల్ల శ్రీనివాస్, మాజీ కాంగ్రెస్ నేత చింతల కిషన్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతే పర్యావరణానికి శ్రీ రామ రక్ష







– పర్యావరణ పరిరక్షణ సమితి “చెట్టు -అమ్మ” సంస్థ ఆధ్వర్యంలో ఐదు వేల మట్టి వినాయకుల పంపిణీ





**హైదరాబాద్, ఆగస్టు 26 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వినాయక చవితి సందడిలో భక్తి ఉత్సాహం ఉరకలు వేస్తున్న వేళ పర్యావరణం పట్ల మనకున్న బాధ్యతను గుర్తు చేస్తూ పర్యావరణ పరిరక్షణ సమితి “చెట్టు-అమ్మ” సంస్థ రాష్ట్రవ్యాప్తంగా విశిష్ట కార్యక్రమాన్ని చేపట్టింది. “ప్లాస్టిక్‌ను నిషేధిద్దాం - పర్యావరణాన్ని కాపాడుకుందాం” అనే నినాదంతో వారు ఐదువేల మట్టి గణపతులను భక్తులకు పంపిణీ చేసి ప్రత్యేక సందేశాన్ని వినిపించారు. హైదరాబాద్‌లోని గుట్టంగుడ, సాగర్ కాంప్లెక్స్, హస్తినాపురం, ఓంకార్ నగర్, కర్మాన్ ఘాట్, రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు పట్టణం, కరీంనగర్ తదితర ప్రాంతాల్లో ఈ కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. ఈ సందర్భంగా సంస్థ అధినేత నరేష్ దండు మాట్లాడుతూ మట్టి గణపతులను పూజించడం వల్ల ప్రకృతి రక్షణ పొందుతుందని, ప్లాస్టిక్ విగ్రహాల వలన నీటి కాలుష్యం పెరిగి ప్రజల ఆరోగ్యానికే ముప్పు తలెత్తుతుందని స్పష్టం చేశారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలంటే మట్టి గణపతులనే ఎంచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. సభ్యుడు బొజ్జ నిఖిల్ కూడా అదే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలు మానవజీవితాన్నే దెబ్బతీస్తాయని, సహజ పదార్థాలతో తయారైన విగ్రహాలే పర్యావరణానికి మేలు చేస్తాయని వివరించారు. ప్రతీ ఏటా వినాయక చవితి తర్వాత నదులు, చెరువులు, కుంటల్లో పడే ప్లాస్టిక్ గణపతులు, రసాయనిక రంగులు నీటి కాలుష్యాన్ని పెంచుతున్న వాస్తవాన్ని మనం మర్చిపోలేం. ఈ కాలుష్యం చివరికి మనకే తిరిగి వస్తుంది. అందుకే ఈసారి పండుగను పర్యావరణహితంగా జరుపుకోవడం ప్రతి కుటుంబం భాద్యతగా తీసుకోవాలి. చెట్టు -అమ్మ సంస్థ చేసిన ఈ విశిష్ట ప్రయత్నం మార్పుకు నాంది కావాలని, ప్రతి ఇంట మట్టి గణపతులే ప్రతిష్టించబడాలని సమాజం ఆకాంక్షిస్తోంది.




## విడుదల వాయిదా పడిన రవితేజ 'మాస్ జాతర'..

### అధికారికంగా ప్రకటించిన మేకర్స్

మాస్ మహారాజ కథానాయకుడు రవితేజ నటిస్తున్న తాజా చిత్రం 'మాస్ జాతర'. శ్రీలీల కథానాయికగా నటిస్తుంది. ఈ చిత్రానికి భాను భోగవరపు దర్శకత్వం వహిస్తుండగా.. సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ఆగష్టు 27న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రయూనిట్ మొదట ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే అనుకొని కారణాల వలన ఈ చిత్రం వాయిదా పడింది. ఈ విషయాన్ని చిత్రబృందం ఎక్స్‌వేదికగా ప్రకటించింది.నవంబర్ 27న ప్రేక్షకుల ముందుకు రావాల్సిన 'మాస్ జాతర' చిత్రం వాయిదా పడినట్లు తెలిపింది. పరిశ్రమలోని సమ్మెలు, కొన్ని అనివార్య కారణాల వల్ల సినిమా పనులు ఇంకా పూర్తి కాలేదని.. ఈ సినిమా పూర్తయ్యాక భారీ స్థాయిలో థియేటర్లలో విడుదల చేస్తామని చిత్రబృందం తెలిపింది.. అలాగే అతి త్వరలోనే కొత్త విడుదల తేదీని ప్రకటిస్తామని వెల్లడించింది. సినిమా ఆలస్యమైనా, ప్రేక్షకులకు పూర్తిస్థాయిలో వినోదం అందించడానికే ఈ నిర్ణయం తీసుకున్నట్లు చిత్రయూనిట్ పేర్కొంది. ఈ చిత్రంలో రవితేజ రైల్వే పోలీస్‌గా కనిపించబోతున్నాడు.

## దానిలోనూ నా టాలెంట్ ఏంటో చూపిస్తా..

**- మరోసారి హెడ్ లైన్స్‌లో సమంత..**

సమంత తెలుగులో సినిమాలు చేయక చాలా రోజులైపోయింది.. ఈమె ఎప్పుడెప్పుడు రీ ఎంట్రీ ఇస్తుందా అని వేచి చూస్తున్నారు ఫ్యాన్స్ కూడా. కానీ సరైన కథ దొరికితే గానీ మళ్లీ నటించను.. ఇప్పటికిప్పుడు పిచ్చి కథల్లో చేసే ఉద్దేశం తనకు లేదని కుండ బద్దల కొట్టారు స్యామ్.విజయ్ దేవరకొండ ఖుషీ తర్వాత ఈమె మళ్లీ తెలుగులో కనబడలేదు. సినిమాలు చేసినా చేయకపోయినా నిత్యం ఏదో ఓ వార్తతో న్యూస్‌లో అయితే ఉంటారు సమంత. ఇప్పుడు కూడా ఇదే జరుగుతుంది.మొన్నామధ్య నిర్మాతగా మారారు స్యామ్. ట్రలాలా ప్రొడక్షన్ మొదలుపెట్టి శుభం అంటూ సినిమా నిర్మించారు.. అది బాగానే ఆడింది కూడా.. మా ఇంటి బంగారం అంటూ త్వరలోనే మరో సినిమాతో రానున్నారు ఈ బ్యూటీ.తెలుగులో రీ ఎంట్రీ కోసం చాలా కాలంగా వేచి చూస్తున్నారు సమంత. కానీ సరైన స్క్రిప్ట్ రావట్లేదు.. రెమ్యునరేషన్ కోసమే సినిమాలు చేసే స్థాయి తానెప్పుడో దాటేసానని.. ఇప్పుడేదైనా సినిమా చేస్తే కనీసం ఆడియన్స్ తనని గుర్తు పెట్టుకోవాలి అంటున్నారు సమంత. ఈ క్రమంలోనే ఈమె నటిగా కాకుండా.. డైరెక్టర్‌గా మారే ఆలోచన చేస్తున్నారిప్పుడు.కొన్నాళ్లుగా ఖాళీగానే ఉన్న సమంత.. ఈ గ్యాప్‌లో ఓ కథ సిద్ధం చేసారని తెలుస్తుంది. కొత్త వాళ్లతో సొంత నిర్మాణంలోనే సినిమాను తెరకెక్కించే ప్రయత్నాలు చేస్తున్నారు ఈ బ్యూటీ. అన్నీ కుదిర్తే త్వరలోనే సినిమా సెట్స్‌పైకి తెచ్చి.. 2026లో విడుదల చేయాలని చూస్తున్నారు. మరి నటిగా, నిర్మాతగా సక్సెస్ అయిన సమంత.. దర్శకురాలిగా ఏం చేస్తారనేది చూడాలి.



## మా ఇంటి వీడియోలు సీక్రెట్‌గా తీస్తే ఊరుకోను

### అలియా భట్ వార్నింగ్

తన కొత్త ఇంటికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతుండడంపై సీరియస్ అయ్యింది బాలీవుడ్ నటి ఆలియా భట్. ఈ విషయంపై తన అసంతృప్తి వ్యక్తం చేస్తూ.. ఇలాంటి పనులు తమ గోపత్యకు భంగం కలిగించడమే కాకుండా.. భద్రత సమస్యలను సృష్టిస్తాయని ఆవేదన వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా సోషల్ మీడియా వేదికగా ఒక సుదీర్ఘ పోస్ట్ పెట్టింది.ఇటీవలే ఆలియాభట్ రణ్‌బీర్ కపూర్ జంట కలిసి ముంబైలో కొత్తగా ఒక ఇల్లు కట్టుకుంటుంది. ఈ ఇల్లు దాదాపు రూ.250 కోట్లతో నిర్మిస్తున్నట్లు సమాచారం. అయితే ఈ భవనంకి సంబంధించిన వీడియోలు ఎవరో సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేశారు. దీంతో పలు న్యూస్ ఛానల్స్ కూడా ఆ విజువల్స్‌ని ప్రచురించాయి. అయితే ఈ విషయంపై సీరియస్ అయిన ఆలియా సోషల్ మీడియా వేదికగా స్పందించింది. "ముంబై వంటి మహానగరంలో నివాసాలు చాలా దగ్గరిగా ఉండటం వలన ఒకరి ఇంటి నుంచి మరొకరి ఇంటిని చూడడం సహజమే. కానీ ఇలా ఉండడం వలన ప్రైవేట్ ఇళ్లను వీడియోలు తీసి ఆన్‌లైన్‌లో పెట్టే హక్కు ఎవరికీ లేదు. అనుమతి లేకుండా ఒకరి ప్రైవేట్ స్థలాలను వీడియోలు తీయడం అనేది కేవలం 'కంటెంట్' కాదు, అది ఒకరి గోప్యతను ఉల్లంఘించడమే అని ఆలియా భట్ తెలిపారు. అలాగే ఈ ఘటనపై ఆలియా తన భాదను వ్యక్తం చేస్తూ.. మీడియా సంస్థలకు, తన అభిమానులకు ఒక విజ్ఞప్తి చేసింది. మీ ఇంటిలోపల నుంచి వీడియోలు తీసి మీకు తెలియకుండా బయటపెడితే మీరు ఒప్పుకుంటారా? మనలో ఎవరూ ఒప్పుకోరు కదా అంటూ ఆలియా అభిమానులను ప్రశ్నించింది. అలాగే తన ఇంటి వీడియోలు ఫోటోలు ఆన్‌లైన్‌లో కనిపిస్తే దయచేసి వాటిని ఫార్వార్డ్ చేయొద్దని, షేర్ చేయొద్దని అభిమానులను కోరింది. మరోవైపు తన ఇంటి వీడియోలను ప్రచూరించిన మీడియా సంస్థలు వెంటనే వాటిని తొలగించాలని విజ్ఞప్తి చేసింది.



## క్యూట్ స్టైల్‌తో కవ్విస్తున్న కుర్ర భామ పాయల్ రాజ్ పుత్



పాయల్ రాజ్ పుత్.. ఈ ముద్దుగుమ్మ తెలుగులో మొత్తం 12 సినిమాల్లో నటిస్తే కేవలం రెండు మాత్రమే హిట్టయ్యాయి. అయినా కూడా క్రేజ్ మాత్రం విపరీతంగా సొంతం చేసుకుంది. యంగ్ హీరో కార్తికేయ సరసన ఆర్ఎక్స్ 100 మూవీతో తెలుగు తెరకు పరిచయమైంది.తొలి సినిమాతోనే కుర్రాళ్ల గుండెల్లో స్థానం సంపాదించుకుంది. అజయ్ భూపతి దర్శకత్వం వహించిన ఈ సినిమా భారీ వసూళ్లు రాబట్టింది. అందం, అభినయంతో ప్రేక్షకులను కట్టిపడేసిన ఈ వయ్యారి.. తొలి చిత్రంలో ఓ రేంజ్ రొమాంటిక్ సన్నివేశాల్లో కనిపించింది ఈ వయ్యారి భామ.ఫస్ట్ మూవీ హిట్టైనా ఆ తర్వాత మాత్రం వరుసగా నిరాశపరిచాయి.ఎన్టీఆర్: కథానాయకుడు, RDX లవ్, వెంకీమామ, డిస్కో రాజా, అనగనగా ఓ అతిథి, తీస్ మార్ ఖాన్, మాయపేటిక, మంగళవారం వంటి చిత్రాల్లో నటించింది. నటనపరంగా ఈ ముద్దుగుమ్మకు మంచి మార్కులు పడ్డా కూడా హిట్స్ మాత్రం రాలేదు. వరుసగా సినిమాలు చేసినా కూడా..ఆర్ఎక్స్ 100, మంగళవారం సినిమాలు తప్ప మిగిలినవేవి హిట్ కాలేదు. తెలుగుతోపాటు కన్నడ, పంజాబీలో పలు చిత్రాల్లో నటించింది. కానీ అక్కడ సైతం నిరాశే ఎదురైంది. ప్రస్తుతం సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటూ గ్లామర్ ఫోటోలతో రచ్చ చేస్తుంది.తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన ఫోటోస్ వైరలవుతున్నాయి. క్యూట్ స్టైల్ తో క్రేజీ ఫోజులిచ్చింది పాయల్. ఈ ఫోటోలకు కుర్రకారు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. సినిమాలు లేకపోయినా పాయల్ సోషల్ మీడియాలో అభిమానులకు ఎప్పుడూ టచ్ లో ఉంటుంది. ఈ చిన్నదానికి నుంచి సాలిడ్ హిట్ కోసం చూస్తున్నారు ఫ్యాన్స్.

## దిల్ రాజు చేతికి పవన్ కళ్యాణ్ 'ఓజీ' రైట్స్?




హరిహర వీరమల్లు లాంటి డిజాస్టార్ తర్వాత పవన్ కళ్యాణ్ నటిస్తున్న తాజా చిత్రం 'ఓజీ' (ఒరిజినల్ గ్యాంగ్‌స్టర్). ఈ సినిమాకు రన్ రాజా రన్, సాహెూ చిత్రాలతో స్టార్ దర్శకుడిగా పేరు తెచ్చుకున్న సుజిత్ సైన్ దర్శకత్వం వహిస్తున్నాడు. జపాన్ బ్యాక్‌డ్రాప్‌లో గ్యాంగ్‌స్టర్ కథాంశంతో ఈ సినిమా సిద్ధమవుతుంది. అయితే ఈ సినిమా సెప్టెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఇప్పటినుంచే ప్రమోషన్స్ షురూ చేసింది చిత్రయూనిట్. ఇదిలావుంటే.. తాజాగా ఈ మూవీ నుంచి ఒక సాలిడ్ న్యూస్ వైరల్‌గా మారింది. ఈ సినిమా రైట్స్‌కి భారీ డిమాండ్ ఏర్పడగా.. ఓజీ నైజాం హక్కులను ప్రముఖ నిర్మాత దిల్ రాజు సొంతం చేసుకున్నారని తెలుస్తుంది. సినీ వర్గాల సమాచారం ప్రకారం, ఈ మూవీ డీల్ రూ. 46 కోట్లకు పలికినట్లు తెలుస్తోంది. ఇది నిజమైతే, నైజాం ఏరియాలో ఇది రికార్డు స్థాయి ధర అని చెప్పవచ్చు. అయితే, ఈ డీల్ గురించి అధికారిక ప్రకటన ఇంకా రాలేదు. కాగా, ఈ సినిమా థియేట్రికల్ హక్కుల కోసం దిల్ రాజుతో పాటు మరికొందరు నిర్మాతలు కూడా పోటీ పడినట్లు సమాచారం.